ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Offices: Three Lines—72124

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

డిస్ప్లే	249 సెం. మీ. వరకు	సెం. మీ. 1కి	4.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 నెలలకు	3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.			4.40
క్లాసిఫైడ్	వర్డ్		88.00
కంట్రాక్టు	120 వర్డ్స్	12 నెలలకు	27.50

(సరఫరాకు 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సుగుణ
ఒకసంవత్సరం
నకిలీలనుచూసి
మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు-3

సంపుటి : 14 సంచిక 218 • సికిందరాబాద్ 16—5—1974 గురువారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వే సిబ్బంది సమ్మెపట్ల సంఘీభావ ప్రకటనకై పాక్షికంగా భారత్ బంద్

పట్టణాల్లో మినహా ఇతరత్రా పౌర జీవనం మామూలుగా సాగిన స్థితి

అంగీకారం కుదిరిన అంశాల అమలుకై ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15 (పి. టి. ఐ.)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహకులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని రైల్వే సమ్మె పరిస్థితిని చర్చించారు.

పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ పి శర్మ ప్రధానికి ఈ విషయాన్ని గురించి వెబుతూ పార్లమెంటు సభలలో రైల్వేమంత్రి చేసిన ప్రసంగాలలో వైరుధ్యాలున్నాయని ఎత్తిచూపారు. అంగీకారం కుదిరిన అయా సూత్రాలను అమలు జరపాలని కోరారు.

విజయవాడ డివిజన్‌లోని ఆరుగురు రైల్వే ఉద్యోగుల తొలగింపు

విజయవాడ మే 15 పి. టి. ఐ.

దక్షిణమధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో నేడు మరో ఆరుగురు ఉద్యోగులను డిస్మిస్ చేయడంతో ఈ డివిజన్‌లో ఉద్యోగాల నుండి తొలగించబడిన రైల్వే ఉద్యోగుల సంఖ్య ఏడుకు పెరిగింది.

నేడు తొలగింపబడిన ఆరుగురిలో ఇద్దరు గూడు తెలాలలో పని చేస్తున్నారు ఒకరు రేవల్లలో పని చేస్తున్నారు. వీరికి తొలగింపబడిన తరువాయల చొప్పున జరిమానా విధించారు.

సమ్మెలో పాల్గొనడం ఇతర ఉద్యోగులను సమ్మెలో పాల్గొనమని బలవంతపెట్టడం విధేయులైన పని వారిని బెదరించడం అనే ఆరోపణలపై వీరిని ఉద్యోగాల నుండి తొలగించారు.

దృఢమై ఖరిని విడనాడరాదని మంత్రివర్గ రాజకీయ సంఘం పునర్నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15 (పి. టి. ఐ.)

ఇంచుమించు మొదటిసారి నేడు దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె పెద్ద పట్టణాలలో పౌరజీవనానికి తగు మాత్రం అంతరాయం కలిగించినప్పటికీ ఇతర ప్రాంతాలలో ప్రజలమీద అతి స్వల్పమైన ప్రభావాన్ని వేయగలిగినది

నిన్న అర్ధరాత్రినుండి నేటి అర్ధరాత్రి వరకు 24 గంటలపాటు "భారత్ బంద్" జరపాలని ఐ. ఎన్. టి. యు. సి తన తక్కిన అనుబంధ కార్మిక సంఘాలన్నీ పిలుపు నిచ్చినవి. ఈ బంద్ రైల్వేసిబ్బంది పట్ల దేశంలోని కార్మికవర్గాల సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించడానికి ఉద్దేశించబడినది. అయితే ఆ లక్ష్యాన్ని ఈ బంద్ పూర్తిగా సాధించలేక పోయిందనే చెప్పాలి.

ఈ బంద్ కారణంగా ఏర్పడిన పరిస్థితిని మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేటి మధ్యాహ్నం సమీక్షించినది రైల్వే సిబ్బంది సమ్మెవల్ల ఇతరులమీదకూడా దృఢమైన విధానే అవలంబిస్తూ ఉండాలని నిర్ణయించినది.

కార్యాచరణ సమితి నిర్ణయం

రైల్వే సిబ్బంది ఉద్యమ కార్యాచరణ సమితి మాత్రం ఈ బంద్ దేశ కార్మిక వర్గాల ప్రజాస్వామికవాదుల సంపూర్ణ సంఘీభావానికి, త్యాగదీక్షకు నిదర్శనమని అభిప్రాయపడినది.

బంద్‌ను ప్రధానంగా అందులోను పట్టణ ప్రాంతాలలో బ్యాంకు ఉద్యోగులు, జీవిత బీమా సిబ్బంది, రోడ్డు రవాణా సిబ్బంది బలపరిచారు. రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నందున ఫాక్టరీల సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో హాజరీ తగ్గిపోయింది.

బొంబాయిలో రైల్వే అధికారులు స్వయంగా పబ్లిక్ సర్వీసులన్నిటిని ఉపసంహరించారు. దీనివల్ల పనిలోకి వెళ్ళదలచుకున్నవారు కూడా ఇళ్ళలోనే ఉండిపోయే పరిస్థితి ఉత్పన్నమైనది.

బొంబాయితోపాటు కలకత్తా, మద్రాసు నగరాలలో కూడా హార్బర్‌లో పని స్తంభించి పోయింది. కాని బొంబాయిలో అవుపిమిల్లులు ఇతర పారిశ్రామిక సంస్థలు మామూలు ప్రకారం పని చేశాయి. ఈ మిలులు పనివారు పరివారాలలో ఉండేవారే గనుక రవాణా సౌకర్యాలు లేక పోవడం వారికి ఇబ్బందిని కలిగించలేదు.

ఢిల్లీలో రవాణా సంస్థ ఉదయం కొన్ని బస్సులను నడిపింది. ఆటోరిక్షాలు ఆటోలు కూడా బాలాపరకు నడువలేదు. అయితే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది మామూలుగా హాజరైనారు. బ్యాంకులు, జీవితబీమా కార్యాలయాలు పని చేయలేదు. కొన్ని బాడలలో దుకాణాలు కూడా మూసివేశారు ఇతరత్రా వ్యాపారం మామూలుగా సాగినది. పాయంత్రానికి ఎక్కువ సంఖ్యలో బస్సులు నడిచి సౌకర్యమైనవి.

కల్కాజీడిపోవద్ద బస్సులపై రాళ్ళుదుర్విసిన డి. టి. సి. సిబ్బందిపై పోలీసులు లాఠీ ప్రయోగించారు.

పత్రికలు బంద్

బొంబాయిలో ఆలిండియా రేడియో విలేకరులు, బ్యాంకర్లు విలేకరులు మినహా పత్రికల వారంతా సమ్మెలో పాల్గొన్నారు ఆ కారణంగా ఈరోజు పొయంకాలం పత్రికలు రాని. రేపు ఉదయం పత్రికలు కాని నిలువదబోవు, ఈరోజుఉదయం వెలువడిన పత్రికలను సైతం హాకర్లు ఇళ్ళలోకి తెచ్చి ఇచ్చారే తప్ప కొట్లలో అమ్మలేదు.

అహమదాబాద్‌లో కూడా పత్రికల సిబ్బంది ఎవ్వరూ పనిలోకి వెళ్ళలేదు కనుక రేపు పత్రికలు వెలువడవు. పూణాలో కూడా నేడు పత్రికల కార్యాలయాలు నేడు పని చేయలేదు.

తమిళనాడులో బస్సులు నడువలేదు బ్యాంకులలో వ్యాపారం అట్టే సాగలేదు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో పూర్తి సమ్మె జరిగినది. దుకాణాలు హోటళ్ళు మామూలుగా పనిచేశాయి. హార్బర్‌లో పని స్తంభించినది.

పారిశ్రామిక పట్టణమైన కోయంబతూరులో పూర్తి బంద్ జరిగింది.

కర్ణాటకలో బంద్ శాంతియుతంగా సాగిపోయింది. హుబ్లీ-ధార్వార్ మంగుళూరుల్లో బంద్ పూర్తిగా జరిగినది. బెంగుళూరులో పాక్షికంగా జరిగింది. హెచ్.ఎ.యల్, హెచ్.ఎం.టి., భారత్ ఎర్త్ మూవర్స్ కర్మాగారాలలో పనిజరగిపోయింది. తక్కిన కర్మాగారాలు పని చేశాయి. విధాన సౌధ మామూలుగా పని చేసినది.

కేరళలో బంద్‌కు తగుమాత్రం మద్దతు లభించినది. ఎర్నాకులం, కోజికోడ్‌లో 50 శాతం కార్మికులు సమ్మెలో చేరారు. క్విలన్‌లో ఎక్కువ మంది సమ్మెలోచేరారు

తిరువనంతపురంలో సమ్మెకు పెద్దగా మద్దతు లభించలేదు. పాఠశాలలో బ్యాంకులు, ఎల్. ఐ. సి. సిబ్బంది తప్ప ఎవ్వరూ బంద్‌లో పాల్గొనలేదు.

బంద్ ప్రోత్సాహంతో కోర్కెల సాధనకు సమ్మె కొనసాగింపు

సిబ్బందికి కార్యాచరణ సమితి ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

నేటి పార్శ్వతిక సమ్మె ద్వారా దేశపు శ్రామిక జనం ప్రదర్శించిన సంఘీభావం నుండి సమ్మె జేస్తున్న రైల్వే సిబ్బంది ఉత్సాహాన్ని పూరించుకొనాలని గౌరవప్రదమైన పరిష్కారం కుదిరే వరకు సమ్మెను కొనసాగించాలని రైల్వే సిబ్బందిని వారి నాయకులు కోరారు.

రైల్వే పోరాట జాతీయ సమన్వయ కమిటీ కార్యాచరణ సంఘం దేశవ్యాప్తంగా జరిగిన బంద్‌ను సమీక్షించిన తర్వాత నేటి మధ్యాహ్నం ఈ పిలుపును ఇచ్చింది.

ఐ ఎన్.టి యు సి. మినహా మిగతా కేంద్ర కార్మిక సంఘాల సమన్వయాన్ని రేపు ఏర్పాటు చేస్తున్నారు ఇకముందు అనుసరించవలసిన చర్యను ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

డాంగే వ్యాఖ్య

న్యూఢిల్లీ:-ఆర్థిక రంగంలో ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానాలపై శ్రామిక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినదానికి దేశవ్యాప్తంగా జరిగిన నేటి సార్వత్రిక సమ్మె నిదర్శనమని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు నాయకుడైన ఎస్. ఎ. డాంగే వ్యాఖ్యానించారు.

రైల్వే ఉద్యోగులు సంతృప్తికరమైన పరిష్కారాన్ని పొందేటంతవరకు వారికి కార్మిక సంస్థలు మద్దతు ఇవ్వగలవని డాంగే తెలిపారు.

బొంబాయి రైల్వే సమ్మెకు మద్దతుగా వార్డ్ బంద్‌లో పాల్గొన్న శ్రామికజనాన్ని బొంబాయి మేయర్ యూనియన్ నాయకులు అభినందించారు. ఈ సమ్మెను ప్రభుత్వం పర్యవసానాలు పరిష్కరించకపోతే కార్మిక సంఘాలు తిరిగి తర్వాత తీసుకొనాలని ఈ నాయకులు కోరారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షులుగా షెల్

బాన్, మే 15 (ఎ.ఎన్-పి.)

పశ్చిమజర్మనీ ఫెడరల్ రిపబ్లిక్‌అధ్యక్ష పదవికి మాజీ విదేశాంగ మంత్రి వాల్టర్ షెల్‌ను ఫెడరల్ అసెంబ్లీ ఎన్నుకున్నది ప్రస్తుతం తూర్పదనిలో గుస్టాఫ్ హీనెమన్ ఉన్నారు.

సామాన్యుని ఆసక్తి చూరగొనని బంద్

విజయవాడ, మే 15 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది సమ్మెపట్ల సానుభూతి సూచనగా బాగుపక్ష పార్టీలు నిర్వహించిన బంద్‌పట్ల సామాన్యుడు ఏ మాత్రం సానుభూతి పడలేదని ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు నేడు అన్నారు

సాధిక పెన్షన్లు తదితరాలకు శాంతి స్థాపన దేశపు ముఖ్యమంత్రి సమ్మెలు ఆందోళనలవల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు దేశంలో కోటాది మందికి రోజుకోపూటయినా కడుపు నిండా భోజనం దొరకనప్పుడు తామిట్లా సమ్మె జేయడం న్యాయమా అని రైల్వే సిబ్బంది ఆలోచించుకోవాలని అన్నారు. వచ్చే పదేళ్ళవరకు సమ్మెలు మానివేయాలని ఆయన కోరారు.

సరళత ఆంధ్రప్రదేశ్ పర్మింగ్ ఇంజనీరింగు యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి జి బాలకృష్ణ అధ్యక్షత వహించారు

పరిష్కారమార్గం కనిపెట్టాలని ప్రధానికి రాష్ట్రపతి సూచన

20 నిమిషాలపాటు సాగిన సమావేశంలో రైల్వే సమ్మె పరిస్థితి సమీక్ష

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది కోర్కెలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించడానికి మార్గం కనిపెట్టాలనీ. రైల్వే పనివారు నిస్పృహ భావం లేకుండా పనిలో చేరడానికి పరిస్థితులు కల్పించాలనీ రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడు ప్రధాన మంత్రికి సూచించినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరా గాంధీ నేడు శ్రీ జగజీవన్‌రామ్ శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్‌తో వెంటనెట్టుకుని రాష్ట్రపతి భవనానికి వెళ్ళి శ్రీ గిరిని కలుసుకున్నారు. 20 నిమిషాల సేపు రైల్వే సమ్మెపై వారిమధ్య సంప్రదింపులు జరిగాయి.

అంతకుముందు మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశమై ఎనిమిది రోజుల సమ్మెను సమీక్షించినది.

రాష్ట్రపతితో ప్రధాని పత్యక్షంగా గురించి అధికారికంగా ఏమీ తెలియదు కాని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలిసిన దాన్నిబట్టి రైల్వేలో కార్మికోద్యమ స్థాపకుడైన శ్రీ గిరి ఏదో మార్గం కనిపెట్టాలని అభిప్రాయపడ్డట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతివద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా తెలియదు.

సిబ్బంది కోర్కెలు ఎనిమిదింటిలో ఆరింటిని పరిష్కరించామని ప్రభుత్వం అంటున్నది గనుక ఏ విధంగా వాటిని పరిష్కరించారో వివరిస్తూ ప్రభుత్వం ఒక పత్రికను వేయాలనే భావం ఒకటి ఉన్నది సిబ్బంది కార్యాచరణ సమితి వారు ప్రభుత్వం మొదట అంగీకరించిన వాటి విషయంలో కూడా మళ్ళీ వెనక్కిపోయిందని ఆరోపిస్తున్నారు. పని చేసిన కాలానికి జీతాలు కూడా ఇవ్వలేదని, కనీసం వారు అర్హించుకున్న జీతాలైనా వెంటనే చెల్లించాలని సమితి కోరుతున్నది.

గడచిన రెండు రోజులలో రాష్ట్రపతి రైల్వే మంత్రి శ్రీ మిశ్రాను, రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ ఎం. ఎన్ బెరీని కలుసుకుని జార్జి ఫెర్నాండెజ్‌ను అరెస్టు చేసేవరకు అరెస్టు చేసిన సంప్రదింపుల వివరాలను తెలుసుకున్నారు.

రాష్ట్రపతికి కాంగ్రెస్ ఎం. పి. ల విజ్ఞాపన

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల బృందం ఒకటి నేటి ఉదయం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని రైల్వే సమ్మె పరిస్థితిని గూర్చి చర్చించారు. పలువురుసభ్యులు సంతకాలతో ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా రాష్ట్రపతికు సమర్పించారు

తమ సమ్మె రాజకీయదురుద్దేశాలతో కూడుకొన్నదని ప్రజలను బాగా ఇబ్బందులకు గురిచేసున్నదని కాంగ్రెస్ ఎం. పి. లు ఉద్ఘాటించారు

సమ్మె పరిస్థితిపై ప్రధానితో ఎప్పటికప్పుడు మాట్లాడి తెలుసుకుంటూనే ఉన్నామని రాష్ట్రపతి హామీ ఇచ్చినట్టు వారు చెప్పారు.

రైల్వేలలో తమ నాయకత్వ బలం పెంచుకోవడానికి కొందరు స్వార్థపరులు బలవంతాన యీసమ్మెను తీసుకువచ్చారని పభుత్వం కఠినంగా వ్యవహరించకతప్పని పరిస్థితి సృష్టించి, కార్మికోద్యమాన్ని వెన్నుపోటు పొడిచారని కాంగ్రెస్ సభ్యులు రాష్ట్రపతికి చెప్పారు.

రైల్వే సిబ్బంది అందరిచేత సమ్మె చేయించలేక నిత్యావసర వస్తువుల రవాణాకు అవసరమైన యీ శక్తులు తమ పదవుల నిలుపుకోవడం కోసమేమీ (రాష్ట్రపతి) కోళ్ళం కోడుతున్నారని యీసభ్యులు రాష్ట్రపతికి స్పష్టం చేసారు.

రాజ్ నారాయణ్ అరెస్టు

లక్నో, మే 15 పి టి ఐ)

యస్ యస్ పి నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్‌ను ఉత్తర ప్రదేశ్ సరిహద్దులోని షాహరాన్‌పూర్ నేడు అరెస్టు చేశారు జనాన్ని హింసాకార్యకలాపాలకు రెచ్చగొడుతూ కరపత్రం పంచారని ఆయనపై నేరం మోపారు

ఏవిధ మండలాలలో మరికొన్ని కొత్త రైళ్లు

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ.)

బొంబాయి రైల్వే రాకపోకలకు అంతరాయం ఏర్పడిన బొంబాయినగరం మినహా ఇప్పటివరకు సమ్మె తీవ్రంగా నడవని పలు స్థలాలలో రైల్వే సిబ్బంది భేదు అధికారులలో రహస్యంగా జరిపారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

గత ఇరువది నాలుగు గంటలలో అదనంగా పదివేల మంది రైల్వే ఉద్యోగులు డ్యూటీలోచేరారని అందువల్ల గూడ్స్ రైళ్లు, ప్రయాణీకుల బండ్లను నడుపుకొని పెంచడానికి వీలయినదని ఆ ప్రతినిధి తెలిపారు

ఉత్తర రైల్వేలో రేపటికుండి ఢిల్లీలోని ఎక్స్‌ప్రెస్ రెండువైపు పులకుండి పరుగుంది అదనంగా ఆరు పట్నాలు పనిచేయిస్తున్నారు. ఈ రైలుబండ్లు ఢిల్లీ ప్రాంతంలోని ప్రయాణీకుల రాకపోకలకు తోడ్పడుతాయి.

టాటానగర్ పాట్నా మధ్య నడవకే దక్షిణ బీహార్ ఎక్స్‌ప్రెస్‌ను రేపటి నుండి పరుపుతున్నారు ఈశాన్య రైల్వేలో రేపటి నుండి అదనంగా ఐదులోకల్ ప్యాసెంజర్ రైళ్లను ప్రవేశ పెడుతున్నారు

దక్షిణమధ్య రైల్వేలో సికిందరాబాద్ మన్మాడ్, కర్నూల్, పూర్ణా, పూర్ణామన్మాడ్ మధ్య నాలుగురైళ్లను రెండువైపుల నుండి పరుపుతారు. తూర్పు రైల్వేలో ఐదు బజార్ స్పెషల్స్‌ను పరుపుతారు ఇవి కలకత్తాకు కూరగాయలు గ్రుడు దేపలు మొదలయిన ఆహార పదార్థాలను తీసుకొని వస్తాయి మ.బాన్‌లో నేడు సబర్బన్ రైళ్లు

(మిగతా 2వ పేజీలో)

రాష్ట్రంలో సార్వత్రికసమ్మె ప్రభావం అతిస్వల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

రైల్వే సిబ్బంది పట్ల సానుభూతి సూచకంగా కాంగ్రెసేతర పార్టీల పిలుపుపై నేడు జరిగిన బంద్‌వల్ల నగరంలో సామాన్య ప్రజాజీవితం కొంత అస్తవ్యస్తమైనది. ముఖ్యంగా ఆర్. టి. సి. బస్సులు నడవకపోవడంవల్ల సామాన్యుడికి కాలు విరిగినటయింది ఉద్యోగులు కార్యాలయాలకు వెడుకోలేకపోయారు. జీవిత బీమా సంస్థ సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. రిజర్వుబ్యాంక్‌తోసహా అన్ని బ్యాంకులలో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయినవి.

ప్రైవేట్ ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థలలో కొన్నింటిలో సిబ్బంది సమ్మె జేశారు మరికొన్నింటిలో సమ్మె జేయలేదు. సికింద్రాబాద్ ఫార్మాసిటికల్ సిబ్బందిని కర్మాగారానికి రానివ్వకుండా బయటనే ఆపివేశారు. ఇతర పనివారు కొందరు గుంపులుగా వెళ్ళి అడుకాయిందారు వలితంగా ఎక్కువమంది పనిలోకి రాలేకపోయారు. ఐడిపిఎల్, ఐ డి పి.యల్., మోడరన్ బేకరీలలో పనివారు బందులో పాల్గొన్నారు రిపబ్లిక్ ఫోర్జ్, ఇండియన్ టెలాసిటర్స్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థలు నగరంలో నివసించే పనివారికి సంబంధించి వేతనవరకు సెలవు ప్రకటించినవి.

హోటళ్ళు బందరనగరాలలో అన్నిదుకాణాలు హోటళ్ళు, సినిమాలు యథా ప్రకారం వ్యాపారం సాగించినవి. టాక్సీలు, ఆటోలు సైకిల్ రిక్షాలు యథా ప్రకారం తిరగడమేగాక కాస్త డబ్బు దోచుకున్నాయి. కొన్ని ప్రైవేట్ సర్వీసులను నడపడానికి ప్రభుత్వం తాత్కాలికంగా అనుమతి ఇచ్చినది. జిల్లాలలో కూడా బస్సులు ఆగిపోయినట్లు ఈ విధముగా ప్రైవేట్ బస్సులు నడపడానికి అనుమతినిచ్చారు.

ప్రైవేట్ బస్సులకు పర్మిట్లు

మొత్తం 2180 ప్రైవేట్ బస్సులు తిరగడానికి తాత్కాలిక పర్మిట్లు ఇచ్చినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

నగరంలో వంద ప్రైవేట్ బస్సులకు అనుమతి ఇచ్చారు.

కృష్ణా డివిజన్‌లో నిర్ణీత కార్యక్రమాల పకారం బస్సులు పయనించినట్లు తెలుస్తున్నది. విజయవాడలో సిబ్బందిని భయపెట్టి పనిలోకి రాకుండా చేయడానికి యత్నించిన ఇరవై మందిని అరెస్టు చేసారు.

నిర్మల్ డివిజన్‌లో పట్టణపు ఆర్.టి.సి బస్సులు మామూలుగా నడిచాయి. మిగతా తెలంగాణా ప్రాంతంలో బస్సులు నడవలేదు కర్నూల్‌డివిజన్‌లో అదోని తప్పించి మిగతా డివిజన్లలోఅన్ని సర్వీసులు మామూలుగా నడుస్తున్నాయి. నెల్లూరు డివిజన్‌లో అన్ని బస్సులు నడిచాయి.

విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, ఒంగోలు మొదలైన పట్టణాలలో సర్వీసులు యథాప్రకారం నడిచాయి.

నేడు ఆర్. టి సి. ప్రధాన కార్యాలయంలో నూటికి 85 మంది హాజరైనట్టు అధికార ప్రతినిధి చెప్పారు. వర్క్

(మిగతా 2వ పేజీలో)

పశ్చిమ బంగాలలో బంద్ నాడు హర్యానా విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సమ్మె విరమణ

చండిగఢ్, మే 15 పి.టి.ఐ)

హరియానా విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు 20 రోజులుగా జరుపుతున్న విరవధిక సమ్మెను బేషరతుగా విరమించినట్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. డి. శర్మ నేడు ప్రకటించారు.

తమకు పక్షులకు హాజరు కావలసినదిగా సిబ్బందికి అత్యవసర విజ్ఞప్తి చేసారు. విద్యుచ్ఛక్తి సంక్షోభంవల్ల హరియానా ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యాను, దేశ ఆర్థిక క్షేమ పరిస్థితుల దృష్ట్యా యీ సమ్మె విరమించినటు శ్రీ శర్మ వివరించారు.

"ఈ చర్యవల్ల విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులకు, సిబ్బంది నాయకులకు మధ్య చర్చలకు దోహదకరమైన వాతావరణం" ఏర్పడగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

రైల్వే సమ్మెలో జోక్యం చేసుకోడానికి కరుణానిధి విముఖత

మద్రాసు, మే 15 (పి.టి ఐ.)

రైల్వే సమ్మెను పరిష్కరించడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యత్నిస్తున్నారు గనుక తమ జోక్యం అవసరమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు అన్నారు.

ప్రజల కార్మికవాయకుడైన రాష్ట్రపతి ఈ వివాదాన్ని పరిష్కరించడానికి పయత్నిస్తున్నారని శ్రీ కరుణానిధి అన్నారు మధురిమాయి, ఎన్.జి. గోరేల విజ్ఞాపనను సమాధానంగా శ్రీ కరుణానిధి అలా అన్నారు.

మద్రాస్, హౌరా మెయిల్‌కు కొద్దిలో తప్పిన ప్రమాదం

కటక్, మే 15 (పి.టి.ఐ)

ఆగ్నేయ రైల్వే తూర్పుతీర మార్గంలో నేటి ఉదయం మద్రాస్-హౌరా మెయిల్‌కు పెద్ద ప్రమాదం తప్పినది. ఫిష్‌ప్లేట్లను తొలగించినట్లు ట్యాంగ్‌కువ్ కనుగొని, ఎర్రజండా పాతి ఎదురుగా వస్తున్న ట్రెయిన్‌ను ఆపారు.

మెయిల్ ట్రెయిన్‌కు భువనేశ్వర్‌కు వెనుకకు తీసుకువెళ్ళారు.

రైల్వే అధికారులు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఒప్పందాలపై నేడు సంతకాలు తదుపరి ముజీబ్ స్వదేశ పయనం

న్యూఢిల్లీ మే 15 (పి.టి.ఐ.)

భారతబంగ్లాదేశ్‌లమధ్య ఆర్థిక సహకారం వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్ రహమాన్ మధ్య ఈ సాయంత్రం మూడు గంటలసేపు జరిగిన సమావేశంలో నిర్ణయించారు. భారతబంగ్లాదేశ్ సరిహద్దులలో నడుకుల దొంగరవాణాను నిరోధించడానికి ఉభయదేశాల ప్రధానులు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని తెలుస్తున్నది.

ఆర్థిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై ఈ సాయంత్రం జరగవలసిన సంతకాలు రేపు ఉదయానికి జాయదా పడినవి.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్ రహమాన్ రాత్రికు బంగ్లాదేశ్‌కానికి మందు రేపు ఈ సంతకాలు జరుగుతాయి.

ఉభయదేశాలమధ్య కుదుర్చుకొనవలసిన ఒప్పందాలు సంయుక్త ప్రకటనను నేడు మంత్రులు అధికారులస్థాయి సమావేశాలలో వివరవరలాడు. ఆర్థిక సహకార ఒప్పందంలో బంగ్లాదేశ్‌లో భారతదేశం ఏర్పరచే ఎరువుల కర్మాగారం స్థాపనకు ప్రాథమిక ప్రసావన ఉంటుందని తెలుస్తున్నది నేటి ఉదయం ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సమావేశమైనారు.

టూత్‌పేస్ట్ ధర పెరుగుతుంది...

PASTE
ఫారూకీ పండ్లపొడి మీ డబ్బును లేదా చేస్తుంది, మీ పండ్లను కాపాడుతుంది
వళ్ళను చాలాకాలం వరకు దృఢంగా బలపరుస్తుంది
తయారు చేయువారు :
కార్ఖానా జిందా తిలిస్మాత్
అంబర్‌పేట్, హైదరాబాద్
FAROOKY TOOTH POWDER
ఎప్పుడూ ఫారూకీ పండ్లపొడి! వాడితే మీ పళ్లు తెల్లగానూ, దృఢంగానూ ఉంటాయి. ఫారూకీ పండ్లపొడి వంట మీ చిగుళ్ళ గట్టి పడతాయి దంత వ్యాధులను అరికట్టండి. ఫారూకీ పండ్లపొడి వాడి డబ్బును ఆదా చేయండి.
RALPAKZ/7/G/74

...ఉదయం 7.10 నిమి... ఉద్యోగస్థులు గం. 2.00ల నుండి గం. ... వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా ఉండును.

ఉదయము కీడారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు వాస్తువులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు కొనుగోలు చేయుటకూ ఐశ్వర్యంగ ఉండును.

వ్యాపార రంగం:- నిండి బంగారముల రాశులు శేర్ల ధర హెచ్చును. మూనెలలు, నానె గింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 16 మే 1974

అవివేకపు-టంచుల్లో

ఇండియా, బాంగ్లాదేశ్ సరిహద్దుల నిర్ధారణ విషయంలో పరిపూర్ణమైన ఒడంబడిక కుదిరింది:- 1947లో దేశ విభజన ధర్మమా అని నాటి నుండి నేటి వరకు ఈ సరిహద్దు వివాదం నడుస్తూనేఉంది:- భారత-బాంగ్లాదేశ్ ప్రధానులిద్దరూ ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించి సముచితమైన ఒప్పందానికి వచ్చారు;- వివాదాలకు తావు లేకుండా సరిహద్దును గుర్తించడానికి అనుసరించవలసిన సూత్రాలను ఉమ్మడిగా ఆమోదించారు:- రేపు కిరు ప్రక్కలా ఉభయ దేశాలకు పరగణాలు ఉన్నాయి:- ఇండియా పరగణాలు బాంగ్లా సరిహద్దు అవతల 120, ఇటు ప్రక్క బాంగ్లాదేశ్ పరగణాలు 70 ఉన్నాయని తెలుస్తున్నది:- పరస్పర అవగాహనా, స్నేహం ఉన్నవాడు ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యం కాదు:- ఇన్నాళ్ళకు అదే జరిగింది -

అది అంతర్జాతీయ సరిహద్దు:- భారత బాంగ్లాదేశ్‌లు రెండూ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యాలు:- ఐనప్పటికీ ఇన్నాళ్ళకు సుహృద్భావం ఏర్పడింది గనుక సమస్య మంచువలె విడిపోయింది:- ఏవో కొన్ని చదరపు కిలో మీటర్ల విషయంలో తగాయిదాలు పెంచుకోవడం కంటే ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో దాన్ని పరిష్కరించి స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎక్కువ ముఖ్యమని ఉభయ దేశాల ప్రధానులు అంగీకరించారు గనుక సమస్య పరిష్కారమైంది:- కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులిద్దరూ ఆ పాట పరస్పర స్నేహాన్ని అలవరచుకోలేక రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దును వివాదాస్పదం చేసి కలహించుకొంటున్నారు:- బెల్గామ్ మొదలైన కొన్ని ప్రాంతాల విషయంలో ఉభయ రాష్ట్రాలమధ్య వివాదం తలయెత్తటమే గాక, ద్వేషాలు పెరగటమేగాక, కొంతకాలం క్రితం భీషణ సంగ్రామాలు కూడా చెలరేగాయి:- వారితో ప్రమేయం లేకుండా రెండు రాష్ట్రాల రాజకీయ నాయకులూ వైషమ్యాలకు ఇంధనం వేస్తున్నారు:- సమస్య అలా రాజుకుంటూనే ఉన్నది:- ఇది అంతర్జాతీయ సరిహద్దు తగాయిదా కాదు:- ఐనా, అంతకంటే ఎక్కువ స్థాయి చేరుకుంటోంది.

సరికొత్తగా ఒక విపరీత పరిణామం మొలకెత్తింది:- కర్ణాటక ప్రభుత్వానికి తెలియకుండా కొందరైనా తెలియజేయకుండా మహారాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ శాఖ బెల్గామ్‌లో నెల ... ఈ విషయం ... కర్ణాటక అసెంబ్లీ సభ్యులలో కొందరికి ఉద్రేకం కలిగించింది:- అసెంబ్లీలో ప్రశ్నలు వేసారు:- పబ్లిక్ వర్క్స్ మంత్రి అప్పటికి మేల్కొని, విషయాన్ని దాచ్చాపు చేసి అలాంటి మహారాష్ట్ర డిపార్ట్‌మెంట్ ఆఫీసు ఒకటి బెల్గామ్‌కు తరలించిన మాట నిజమేనని మర్నాడు కర్ణాటక అసెంబ్లీలో ప్రకటించారు;- రాజ్యాంగ రీత్యా అది అక్రమం కాకపోయినప్పటికి, మహారాష్ట్ర ప్రభుత్వం అలాచేయడం సమంజసం కాదని మంత్రిగారే అంగీకరించారు;- సరిహద్దు సమస్యకూ దీనికీ సంబంధం ఉండితీరిందన్నారు:- బెల్గామ్‌లో మహారాష్ట్రీలను సంఘటితపరచి, సరిహద్దు విషయంలో ఉద్రేకాలు పెంచడానికే మహారాష్ట్ర ప్రభుత్వం ఇలా చేసిందన్నారు:- మహారాష్ట్ర ఏకీకరణ సమితికి ఇతోధిక బలం చేకూర్చడానికి మహారాష్ట్ర ప్రభుత్వం లోపాయికారిగా ప్రయత్నాలు చేస్తున్నదట;-

వ్యవహారం ఒకటో రకం గూఢచారికధవలె తయారైంది:- బెల్గామ్‌లో మహారాష్ట్ర ప్రభుత్వ చూడచారులు:- ఉభయ రాష్ట్రాల మధ్య దౌత్య సంబంధాలకు ప్రమాదం:- కర్ణాటక ప్రభుత్వ దర్యాప్తు:- మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ గారికి ఇందులో గట్టి సంబంధం ఉందని అనుమానం.- ఇదంతా పరికిస్తే 18వ శతాబ్దం నాటి మరాఠా - కర్ణాటక యుద్ధాలు జ్ఞాపకం వస్తున్నాయి:- ఇంతకూ బెల్గామ్ ఎక్కడుంది? కర్ణాటకరాష్ట్రంలో ఉంది:- కర్ణాటక స్వతంత్ర రాజ్యమా? కాదు:- కర్ణాటక, మహారాష్ట్రాలు రెండూ ఇండియాలో భాగం:- భాషాపరంగా రాష్ట్రాల విభజన పరిపాలనా సౌలభ్యం కోసమూ, జాతీయ భావాల వికాసం కోసమూ జరిగింది:- అంతే గాని ఇరుగు రాష్ట్రం, పొరుగు రాష్ట్రం వారిని రానివ్వకుండా అటకాయించడానికి కాదు:- సరిహద్దు తగాయిదాలు తీర్చుకోడానికి అంతకంటే కాదు:- ఇటీవల ప్రాంతీయ దురభిమానాలూ, రాష్ట్ర దురభిమానాలూ ఎంత వరకు వచ్చాయంటే స్థానికులకు మాత్రమే సకల హక్కులూ" అని ప్రతిరాష్ట్రీయూ ప్రకటించే వైరితలల స్థితికి వచ్చింది:- జాతీయంగా ఇంగిత జ్ఞానం హరించిపోతున్నది.- అందరూ భారతీయులు అన్నమాట కేవలం మర్యాదకోసం అంటున్నారు గాని, అందులో ఎవరికీ నమ్మకంలేదు:- బెంగాలీలూ, అస్సామీలూ, తమిళులూ, ఆంధ్రులూ, తెలంగాణీయులూ, కేరళీయులూ ఈరకంగా వరాలుగా ఎక్కడికక్కడ అందరూ విడిపోతున్నారు:- పరస్పరం కత్తులు దూసుకొంటున్నారు - భారతీయుడు అదే వింతజీవి ఇటాళ ఎక్కడా కానరాడు:- ఎటు చూసినా సరిహద్దు తగాయిదాలు:- ప్రాంతీయ ద్వేషాలు:- నదీజలాల వివాదాలు:- నేటినీతి బాహ్య రాజకీయ సంరంభంలో వీటిని అరికట్టడం అసంభవం:- అనేక రుగ్మతలతో తిసుకొంటున్న రాజకీయాలు కక్షలను, జావేషాలను పెంచుతున్నాయి:- వలితం జాతీయసమైక్యత సంపూర్ణంగా భగ్నమవటం:-

వల్లప్రదమైన, నిర్మాణాత్మకమైనదేదీ దేశంలో జరగడం లేదు:- ఎటుచూసినా -వర్గవిభేదాలు:- విధ్వంసకకాండ కోసం అయావర్గాలు సంఘటిత ... ప్రభుత్వం ... పబ్లిక్ ... బెల్గామ్‌లో నెల ... ఈ విషయం ... కర్ణాటక అసెంబ్లీ సభ్యులలో కొందరికి ఉద్రేకం కలిగించింది:- అసెంబ్లీలో ప్రశ్నలు వేసారు:- పబ్లిక్ వర్క్స్ మంత్రి అప్పటికి మేల్కొని, విషయాన్ని దాచ్చాపు చేసి అలాంటి మహారాష్ట్ర డిపార్ట్‌మెంట్ ఆఫీసు ఒకటి బెల్గామ్‌కు తరలించిన మాట నిజమేనని మర్నాడు కర్ణాటక అసెంబ్లీలో ప్రకటించారు;- రాజ్యాంగ రీత్యా అది అక్రమం కాకపోయినప్పటికి, మహారాష్ట్ర ప్రభుత్వం అలాచేయడం సమంజసం కాదని మంత్రిగారే అంగీకరించారు;- సరిహద్దు సమస్యకూ దీనికీ సంబంధం ఉండితీరిందన్నారు:- బెల్గామ్‌లో మహారాష్ట్రీలను సంఘటితపరచి, సరిహద్దు విషయంలో ఉద్రేకాలు పెంచడానికే మహారాష్ట్ర ప్రభుత్వం ఇలా చేసిందన్నారు:- మహారాష్ట్ర ఏకీకరణ సమితికి ఇతోధిక బలం చేకూర్చడానికి మహారాష్ట్ర ప్రభుత్వం లోపాయికారిగా ప్రయత్నాలు చేస్తున్నదట;-

వ్యవహారం ఒకటో రకం గూఢచారికధవలె తయారైంది:- బెల్గామ్‌లో మహారాష్ట్ర ప్రభుత్వ చూడచారులు:- ఉభయ రాష్ట్రాల మధ్య దౌత్య సంబంధాలకు ప్రమాదం:- కర్ణాటక ప్రభుత్వ దర్యాప్తు:- మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ గారికి ఇందులో గట్టి సంబంధం ఉందని అనుమానం.- ఇదంతా పరికిస్తే 18వ శతాబ్దం నాటి మరాఠా - కర్ణాటక యుద్ధాలు జ్ఞాపకం వస్తున్నాయి:- ఇంతకూ బెల్గామ్ ఎక్కడుంది? కర్ణాటకరాష్ట్రంలో ఉంది:- కర్ణాటక స్వతంత్ర రాజ్యమా? కాదు:- కర్ణాటక, మహారాష్ట్రాలు రెండూ ఇండియాలో భాగం:- భాషాపరంగా రాష్ట్రాల విభజన పరిపాలనా సౌలభ్యం కోసమూ, జాతీయ భావాల వికాసం కోసమూ జరిగింది:- అంతే గాని ఇరుగు రాష్ట్రం, పొరుగు రాష్ట్రం వారిని రానివ్వకుండా అటకాయించడానికి కాదు:- సరిహద్దు తగాయిదాలు తీర్చుకోడానికి అంతకంటే కాదు:- ఇటీవల ప్రాంతీయ దురభిమానాలూ, రాష్ట్ర దురభిమానాలూ ఎంత వరకు వచ్చాయంటే స్థానికులకు మాత్రమే సకల హక్కులూ" అని ప్రతిరాష్ట్రీయూ ప్రకటించే వైరితలల స్థితికి వచ్చింది:- జాతీయంగా ఇంగిత జ్ఞానం హరించిపోతున్నది.- అందరూ భారతీయులు అన్నమాట కేవలం మర్యాదకోసం అంటున్నారు గాని, అందులో ఎవరికీ నమ్మకంలేదు:- బెంగాలీలూ, అస్సామీలూ, తమిళులూ, ఆంధ్రులూ, తెలంగాణీయులూ, కేరళీయులూ ఈరకంగా వరాలుగా ఎక్కడికక్కడ అందరూ విడిపోతున్నారు:- పరస్పరం కత్తులు దూసుకొంటున్నారు - భారతీయుడు అదే వింతజీవి ఇటాళ ఎక్కడా కానరాడు:- ఎటు చూసినా సరిహద్దు తగాయిదాలు:- ప్రాంతీయ ద్వేషాలు:- నదీజలాల వివాదాలు:- నేటినీతి బాహ్య రాజకీయ సంరంభంలో వీటిని అరికట్టడం అసంభవం:- అనేక రుగ్మతలతో తిసుకొంటున్న రాజకీయాలు కక్షలను, జావేషాలను పెంచుతున్నాయి:- వలితం జాతీయసమైక్యత సంపూర్ణంగా భగ్నమవటం:-

దీర్ఘ వ్యాధుల చికిత్సకై హెూమియో ఆస్పత్రి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

నగరంలో సుశిక్షితులు, సమర్థులు అయిన హోమియోపతి డాక్టరు కొందరు దీర్ఘ వ్యాధుల చికిత్సకై టూపీ బజార్‌లో ఒక పరిశోధనా వైద్యశాలను ఏర్పాటు చేశారు.

ఈ వైద్యశాల ప్రతిరోజూ సాయంత్రం 5 నుండి 8 గంటల వరకూ పని చేస్తుంది. అదివారాలలో మాత్రం ఉదయం 9 నుండి 12 గంటల వరకూ పనిచేస్తుంది.

వేర్వేరు డాక్టరు వంతుల వారిగా నిర్ణీత దినాలలో వేర్వేరు శాఖలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స చేస్తారు.

డాక్టరు పి. జగన్నాథం శిశు విభాగంలో మానసిక వ్యాధులకు చికిత్స చేస్తారు. డాక్టరు ఎన్. సుధాకర్ రెడ్డి బుధవారాలలో జీర్ణాశయ వ్యాధులకూ చికిత్స చేస్తారు డాక్టరు కె. శివశంకరు గురువారంలో గుండె జబ్బులకు కీళ్ళ నొప్పులు తదితర వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు కె. జి. కె. శాస్త్రి మంగళవారాలలో క్యాన్సర్ తదితర వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు కె. వి. సుబ్బారావు సోమవారాలలో స్త్రీల కోళ వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు వి. వి. ప్రసాద్ శుక్రవారాలలో చర్మ వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు పి. సురేందర్ శనివారాలలో స్త్రీల వ్యాధులకు చికిత్స చేస్తారు.

21న గాంధీభవన్‌లో హరిజన, గిరిజన నాయకుల సమావేశం

హైదరాబాద్, మే 15

రాష్ట్రంలోని హరిజనులు, గిరిజనులు వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధికై ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనితీరు ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించడానికై ఈనెల 21, 22, 23 తేదీలలో మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్‌లో హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పదవీ కార్యదర్శి శ్రీ పగడ కోటయ్య నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

రాష్ట్రంలో బంద్

(15 పేజీ తరువాయి)

షాపులో మట్టుకు బాలా తక్కువ మంది హాజరయారు. వర్క్‌షాపులో మొత్తం 1050 మంది ఉద్యోగులలోనూ 60 మంది మట్టుకే పనిలోకి వచ్చారు.

విశాఖపట్నంలో ఒక్కరోజులో తప్పించి మిగతా అన్ని పరిశ్రమలలోనూ హాజరు మామూలుగా ఉంది.

ప్రభుత్వ సెక్రటేరియట్‌లో 600 మంది ఉద్యోగులకూ 40 మంది హాజరైనారు.

తపాలా కార్యాలయాలలో మామూలుగా పని

తంతి తపాలా సిబ్బంది నేడు మామూలుగా పని చేశారు. అయితే పలు బోట్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులు మధ్యాహ్న భోజన విరామసమయంలో రైల్వే సిబ్బంది పట్ల సంఘీభావ సూచకంగా ప్రదర్శనలు జరిపారు. రైల్వే సిబ్బంది కోర్కెలను న్యాయమైన రీతిలో పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వ దమన విధానాన్ని ఖండించారు.

టెలిగ్రాఫ్ టెలిఫోన్ విభాగం వారు తమ సిబ్బందిని ఇళ్ళ నుండి ఆఫీసులకు తీసుకొనిరావడానికి స్వంత ఏర్పాటు చేసుకున్నారు ఎక్కడెక్కడలో హాజరు మామూలు రోజులలో మాదిరిగా ఉన్నది.

ధన్యవాదాలు

రైల్వే సిబ్బంది సమ్మె పట్ల సానుభూతిని తెలిపిన కార్మిక సంస్థానికి దక్షిణ మధ్య రైల్వే మండల సమన్వయ సమితి కన్వీనర్ శ్రీ ఎ. పి. కె. రెడ్డి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ సమ్మె పిలుపు నందుకుని కార్మిక వర్గం బంద్‌ను జయప్రదం చేసినందుకు అభినందనలు తెలిపారు.

ఎ. పి. ఎన్. జి. వోస్ హాలులో సమ్మె చేస్తున్న కార్మికుల గ్యాలీ ఒకటి జరిగింది. శ్రీ నరసింహారెడ్డి శ్రీ హెచ్. ఎం. ఎస్. శ్రీ ఎ. వి. కాశీ నందరావు (ఎ. పి. యస్. ఇబి) శ్రీ ఎ. రాములు (ఎ. పి. టి. యు. సి) శ్రీ తుజంగరావు (సి. ఐ. టి. యు.) శ్రీ టి. సత్యనారాయణ (హెచ్. ఎం. ఎస్.) శ్రీ హనుమంతరెడ్డి (ఏ. అండ్ టి.) ఆ సభలో ప్రసంగించారు. సి. ఐ. టి. యు. విజయవుంచుకుని బంద్‌ను విజయవంతం చేసిన కార్మికులను శ్రీ అహోబ్ రామ్ అభినందించారు.

విచిత్ర దృశ్యం

ఆర్. టి. సి. సిబ్బంది సమ్మెకళ్ల నేడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణం లోపలోనుండి రోజూ వచ్చుపోయేటి బస్సులతో కిటకిటలాడే ప్రదేశంలో నేడు పిట్టపురుగుకూడా లేదు. అయితే స్టేషన్‌లో నేడు జనసమ్మర్దం పెరిగింది ఎక్కువ మంది ప్రయాణీకులు బస్సులు లేనందున రైళ్ళపై ఆధారపడినారు. నేడు రైళ్ళ రాకపోకల పరిస్థితి మరింత మెరుగైందని అధికారులు తెలిపారు

విశాఖలో బంద్ వైఫల్యం

విశాఖపట్నంలో బంద్ విజయవంతమని ఇక్కడికి అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. హిందుస్థాన్ నౌకా కర్మాగారంతోసహా అన్ని పరిశ్రమలు మామూలుగా పనిజేయాయి. రేవులో పనికొంత అంతరాయం కలిగింది. పట్టణంలో బస్సు సర్వీసులు యథాప్రకారం నడిచాయి. రిక్షావారు సమ్మె చేశారు.

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ సిబ్బంది సత్యులు పదివేల మంది పనికి హాజరుకాలేదు

నిజామాబాద్

రైల్వే సిబ్బంది పోరాటం పట్ల సంఘీభావసూచకంగా నిజామాబాద్ పట్టణంలో కార్మికులు ఉద్యోగులు నేడు సమ్మె చేశారు.

ఆర్. టి. సి. సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సిబ్బంది సూపర్ బజార్ సిబ్బంది, గాంధీ గంజ్ సిబ్బంది సమ్మె చేశారు. బ్యాంకు ఉద్యోగులు, మహిళలు సమ్మె చేసినందువల్ల బ్యాంకు పనులు స్తంభించింది. ప్రింటింగ్ ప్రెస్సులు కార్మికులు, చిన్న పరిశ్రమల కార్మికులుకూడా ఈసమ్మెలో పాల్గొన్నారు.

ఆర్. టి. సి. డిపో గేటువద్ద పోలీసు లాఠీఛార్జి చేసిన సంఘటన తప్ప సమ్మె మొత్తంమీద ప్రశాంతంగానూ విజయవంతంగానూ జరిగింది.

మహబూబ్ నగర్

మహబూబ్ నగర్‌లో ఆర్. టి. సి. సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది సమ్మె చేశారు.

పూర్ణచంద్రరావు అరెస్టు

పౌర్ణమిక సమ్మెను పురస్కరించుకుని విజయవాడ జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. పూర్ణచంద్రరావును పోలీసులు ఈరోజుఉదయం నిర్బంధించారు. తనపై అత్యాచారానికి నిరసనగా పూర్ణచంద్రరావు పోలీసు సెలవులో నిరాహారదీక్ష ప్రారంభించారు.

విజయవాడ నుండి స్పెషల్ బస్సులు

విజయవాడ, మే 15 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బంది సమ్మెకల్ల విజయవాడలో ప్రయాణీకుల రద్దీ బాగా పెరిగినది. రోజుకు అదనంగా 15 వందలమంది ప్రయాణీకులను రవాణా చేయవలసివస్తున్నదని ఆర్. టి. సి. అధికారులు తెలిపారు.

దక్షిణమధ్య రైల్వేలో 166 పాసింజర్ రైళ్లు

(15 పేజీ తరువాయి)

పరిమితంగా నడవాయి.

దక్షిణమధ్య రైల్వేలో నిన్న 166 పాసింజర్ రైళ్లు, 846 గూడ్స్ రైళ్ళు నడవటం అధికారి ప్రతినిధి ఒకరు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ఖరీఫ్ పంటకు 150 సిమెంట్ వ్యాగనులకు సరుకు పంపిణీ జరిగింది.

సిబ్బంది హాజరు కూడా స్వల్పంగా మెరుగుపడినట్లు అధికారి పత్రికా ప్రతినిధి తెలిపారు. సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లో 90 శాతం సిబ్బంది హాజరుకాగా విజయవాడ డివిజన్‌లో 74 శాతం మంది హాజరైనారు. షోలాపూర్ డివిజన్‌లో మాదిరి 91 మంది పనిలోకివచ్చారు. గుంటూరులో నిన్న 26 శాతమంది పనిలోకివచ్చారు. గైర్‌హాజరీ 28 శాతానికి తగ్గింది.

రైల్వేశాఖలో రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించిన 89 మందికి రెండేళ్ల నెలల జైలుశిక్ష విధించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

సమ్మె సందర్భంగా అరెస్టయినవారి సంఖ్య 7878 పెరిగింది. వీరిలో 680 మంది రైల్వేఉద్యోగులు 169 మంది వివిధ ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద, 158 మంది రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించినట్లు అయన వివరించారు.

రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ మొన్న 116 ప్రత్యేక బస్సులను నడిపి, నిన్న 124 అదనపు బస్సుసర్వీసులను నిర్వహించింది

బంద్ కారణంగా బొంబాయి డివిజన్‌లో రైళు నడవని స్థితి

(బొంబాయి, మే 15 పి. టి. ఐ)

నేడు బంద్ కారణంగా మధ్య రైల్వే పశ్చిమ రైల్వే బొంబాయి డివిజన్‌లో గూడ్స్ రైళ్ళు కాని ప్రయాణీకుల రైళ్ళు కాని నడుపలేదు. బొంబాయిలో పరిమితంగా కూడా సబర్బన్ రైళ్ళుకూడా నడుపలేదు

బంద్ కారణంగా బొంబాయి డివిజన్‌లో నేడు రోళ్ళ రాకపోకలు ఉన్నవని ఈ రెండు రైల్వే మండలాల యాజమాన్యం ప్రకటించినది. పశ్చిమ రైల్వే మాత్రం ఆనంద్‌నుండి బొంబాయికి రెండు పాలు వ్యాగనులను తెప్పించింది. వీనిలో 68 వేల లీటర్ల పాలు వచ్చాయి

ఇగతపురిలో సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది నూటికినూరుశాతం నేడు డ్యూటీలో చేరారు.

స్విట్జర్లాండులో కొత్త రాయబారి నియామకపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మే 15

స్విట్జర్లాండులో భారత రాయబారిగా నియమితులైన శ్రీ అవతార్ సింగ్ తమ అధికార నియామకపత్రాలను ఈనెల 10న జేనీవా స్విట్జర్లాండు ఆధ్యక్షులు శ్రీ పర్నెస్ ఎగ్గర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పసంగిస్తూ శ్రీ అవతార్ సింగ్ ప్రస్తుతం స్విట్జర్లాండు, భారతదేశాల మధ్య వెలకొని ఉన్న స్నేహ సంబంధాలు మున్ముందు మరింత దృఢతరం కావడానికి తాను గట్టిగా కృషి చెయ్యగలనని అన్నారు.

ఐ.ఏ.ఎస్ పరీక్షలలో 503 మంది ఎంపిక

న్యూఢిల్లీ, మే 15

1978 లో నిర్వహించిన ఐ.ఏ.ఎస్. మొదలైన పరీక్షలలో షెడ్యూల్డు కులాలకు చెందిన 26 మందిని షెడ్యూల్డు జాతులకు చెందిన పదిమంది అభ్యర్థులనూ ఐ ఏ ఎస్ ఐ ఎఫ్ ఎస్ ఉద్యోగాలలో నియమించడానికి అర్హులుగా ప్రకటించడం జరిగింది 608 మంది అభ్యర్థులను మౌఖిక పరీక్షకు పిలవగా వీరు ఎన్నిక అయ్యారు.

1978 సెప్టెంబరు-నవంబరులలో నిర్వహించిన పరీక్షలకు 12623 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు 1865 మంది ఎన్నిక అయ్యారు ఇంతకుముందు కంటె ఈ సంవత్సరమే ఎక్కువమంది ఈ పరీక్షలకు హాజరు అయ్యారు.

వైజ్ఞానిక శాస్త్రంలో ప్రావీణ్యం కలవారికి ఉపకార వేతనాలు

మౌఖికపరీక్షలు జూన్ నాటికివాయిదా

న్యూఢిల్లీ, మే 15

వైజ్ఞానిక శాస్త్రంలో ప్రత్యేక ప్రావీణ్యం కలవారికి జాతీయ స్కాలర్ షిప్పులు మంజూరుచేసేనిమిత్తం అభ్యర్థులను ఎన్నిక చేసేందుకుగాను విద్యా పరిశోధన, శిక్షణ సమన్వయ సంఘం జాతీయ సంఘం ఈనెలలో నిర్వహించవలసి ఉన్న మౌఖిక పరీక్షలు వాయిదాపడ్డాయి. ఈపరీక్షలు 1974 జూన్ మాసంలో జరగవచ్చును ఈ పరీక్షలు ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారో ఆయా అభ్యర్థులకు విడిగా ఎకాయెకిగా ఈసంఘం తెలియజేస్తుంది.

నటుడు రఘురామయ్యకు సత్తుపల్లిలో సన్మానం

సత్తుపల్లి, మే 15

సత్తుపల్లి కళాభారతి అధ్యక్షుడు గత భారం ఇక్కడ కె. రమురామయ్య బృందంవారు, "శ్రీకృష్ణ తులాభారం" నాటకాన్ని ప్రదర్శించారు కళాభారతివారు శ్రీ రమురామయ్యకు "గానకళానిధి" బిరుదు నిచ్చి సత్కరించారు.

నగరంలో మార్కెట్ ఫీజు హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

వంద రూపాయలకు పావలా మాత్రమే ఉన్న మార్కెట్ ఫీజును అర రూపాయకు పెంచారు. ఈ నెల 16వ తేదీ నుండి కొత్త రేటు అమలులోకి వచ్చింది.

మార్కెట్ ఫీజు హఠాత్తుగా రెట్టింపు చేసినందుకు చిలకలగూడ వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం ఆందోళన వ్యక్తం చేశారు.

నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే బాగా పెరిగి ఉన్నాయి. ఇప్పట్లో తగ్గే సూచనలు లేవు సరికదా ఇదే విధంగా పెరుగుతూ పోయే ప్రమాదం కూడా ఉందని కాబట్టి మార్కెట్ ఫీజు కూడా ఈ విధంగా విచక్షణా రహితంగా పెంచితే సామాన్యుని పై భారం ఇంకా ఎక్కువవుతుంది.

వరిసీతులను గమనించి మార్కెట్ ఫీజును తింగి పూర్వి స్థాయికి తగ్గించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

షిల్లాంగ్‌లో భూప్రకంపనం

షిల్లాంగ్, మే 15 (పి.టి.ఐ)

షిల్లాంగ్‌లోను పరిసర ప్రాంతాలలోను నేడు ఉదయం భూమి స్వల్పంగా కంపించినది. అస్తవ్యస్తం, ప్రాణనష్టం లేదు.

బి. హెచ్. ఇ. ఎల్ నాటక పోటీల ఫలితాలు

హైదరాబాద్, మే 15

రామచంద్రాపురంలోభారత్ హెవీఎలక్ట్రికల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన నాటకోత్సవాలకు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎ. రామన్ ప్రారంభోత్సవం చేశారు క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. పుట్టన్న ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవాలలో 5 నాటకాలు 11 నాటికలు 12 ఏకపాత్రాభినయం ప్రదర్శనలు జరిగాయి.

నాటకప్రదర్శనలో ప్రథమ బహుమతి దక్షిణమధ్యరైల్వేలోని ఆంధ్ర కళిత కళా సమితి ప్రదర్శించిన "కురుక్షేత్రం" నాటకానికి లభించింది.

బి. ఎల్. ఇ. ఎల్. లోని కళానిలయం సమర్పించిన "మరో మహంతోదారో"కు ద్వితీయబహుమతి లభించింది

నాటికలలో ఆర్.టి.సి. క్రికెటర్స్ క్లబ్ వారు ప్రదర్శించిన "ఆగండి కొంచెం ఆలోచించండి" ప్రథమ బహుమతి లభించింది. చక్రవర్తి ఆర్ట్ థియేటర్స్ ప్రదర్శించిన గాంధీపుట్టినదేశమే ఇది" నాటికకు ద్వితీయబహుమతి లభించింది.

ప్రదర్శించిన నాటకాలలో వివిధ అంశాలలో ప్రథమ బహుమతులు క్రింది వారికి లభించాయి.

శ్రీయుతులు రామకుమార్ మరో మహంతోదారో (ఉత్తమ దర్శకుడు) జాగం లక్ష్మణరావు కురుక్షేత్రం (ఉత్తమనటుడు) డి ఎస్. ప్రసాద్ కురుక్షేత్రం (ఉత్తమ విలన్) బి. శివానందరావు తరంగాలు (ఉత్తమ హాస్య నటుడు) శ్రీమతి కళుంతల మరో మహంతోదారో (ఉత్తమ నటి) ఎన్. జానకిరామారావు కురుక్షేత్రం (ఉత్తమ రచన) తరంగాలు (ఉత్తమ రంగాలంకరణ)

ఇదిగాక నాటికలలో మంచి నటన ప్రదర్శించిన క్రింది వారికి ప్రత్యేక బహుమతులు లభించాయి.

శ్రీయుతులు రామకుమార్ (మహంతోదారో) పి లక్ష్మయ్య (తరంగాలు) వి. కృష్ణారావు కురుక్షేత్రం)

ప్రదర్శించిన నాటికలలో వివిధ అంశాలలో ప్రథమ బహుమతులు క్రింది వారికి లభించాయి.

శ్రీయుతులు వర ప్రసాద్ గాంధీ పుట్టిన దేశమే ఇది (ఉత్తమ దర్శకుడు) జె సిద్ధప్ప వాయుడు గాంధీ పుట్టిన దేశమే ఇది ఉత్తమ నటుడు బి. రాజలింగం అడుకున్న దర్శిత (ఉత్తమ విలన్) వి. వెంకటేశ్వరరావు ఆగండి కొంచెం ఆలోచించండి (ఉత్తమ హాస్యనటుడు) శ్రీమతి ఎస్ విజయలక్ష్మి పాలెలా (ఉత్తమ నటి) డి. ప్రభాకర్ (గాంధీ పుట్టిన దేశమే ఇది (ఉత్తమ రచన ఆగండి కొంచెం ఆలోచించండి (ఉత్తమ రంగాలంకరణ)

ఇదిగాక నాటికలలో మంచినటన ప్రదర్శించిన క్రింది వారికి ప్రత్యేక బహుమతులు లభించాయి.

శ్రీయుతులు సి. చంద్రమౌళి వ్యాయామపట్టము) శ్రీమతి కళుంతల కళ బి ఎన్. పి. ఆనంద్ (జరుగుతున్న దర్శిత) చిరంజీవి క్రిందర్ (పగటిలో పన్నీరు)

ఏకపాత్రాభినయం పోటీలలో దుర్యోధన పాత్రధారి శ్రీ అన్సార్ అలీఖాన్‌కు ప్రథమ బహుమతి, విరసాంధ్య కిట్టబొమ్మవగా శ్రీ పి ఎస్ రామప్రసాద్‌కు ద్వితీయ బహుమతి అస్పాజి అనసూయదేవి ప్రదర్శించిన శ్రీ సి. హెచ్. సత్యనారాయణకు తృతీయ బహుమతి లభించాయి.

లలిత సంగీతం పోటీలలో ప్రథమ బహుమతి శ్రీ సి. హెచ్. రామచంద్రారెడ్డి, ద్వితీయ బహుమతి శ్రీ కె. ఎస్. ప్రసాద్, తృతీయబహుమతి శ్రీ బి. భీమారావు గెలుచుకున్నారు శ్రీమతి విజయలక్ష్మి శేషయ్య శ్రీ డి. సుబ్రహ్మణ్యం ప్రత్యేక బహుమతులు లభించాయి

బృందగానంపోటీలలో ఉప్పలగుప్తం వారి భారతీయ యువజన సంఘం ప్రథమ బహుమతి గెలుచుకున్నది.

శ్రీయుతులు పవార్ రంగారావు, ఎన్. శ్యామసుందర్, జి. రామకృష్ణారావు ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

రైల్వే సమ్మెలో తక్షణ జోక్యానికి అభ్యర్థన

ప్రధానికి ఎన్. జి. గోరే లేఖ

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

ప్రభుత్వ

అచ్చంపేట తాలూకాలో బావుల త్రవ్వకం పూర్తి చేయించాలని విజ్ఞప్తి

నిర్మాణ కార్యకర్తల సదస్సు తీర్మానం

నాగర్‌కర్నూలు, మే 15

అచ్చంపేట తాలూకాలో, కరువు నివారణ పథకాల క్రింద ప్రారంభించిన మంచి నీటి బావుల త్రవ్వకం పనులను వెంటనే పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన తాలూకా నిర్మాణ కార్యకర్తల సదస్సు ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

కొండ ప్రాంతమైన ఈ తాలూకాలో నీటి యెద్దడి తీవ్రంగా ఉన్న దృష్ట్యా నేగాన, పగంలో త్రవ్వకం ఆపివేసినందుకు పశువులు, పిలలు గోతులలో పడి ప్రమాదం పాలు కావడం కూడా జరుగుతున్నదని వారు తీర్మానంలో పేర్కొన్నారు

వెనుకబడిన తరగతుల బాలబాలికల విద్యార్థులకు అవసరాల దృష్ట్యా జరిగిన కొత్త హాస్టలను ఎర్పాటు చేయాలని మరో తీర్మానంలో పేర్కొన్నారు.

కడచిన సంవత్సరం ప్రారంభించిన గొడవు బావులకు అవసరమైన మరమ్మతులు చేయించాలని సదస్సు కోరింది.

గిరిజన సంబంధమైన కొన్ని నిబంధనలను తగు విధంగా సడలించి, ప్రభుత్వ భూములను సాగు చేసుకొంటున్న హరిజనులకు పట్టాలు ఇప్పించడానికి అధికారులు ప్రయత్నించాలని మరో తీర్మానం చేసారు

హోటళ్ళలో ధరల తగ్గింపునకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 15

తెలంగాణా పౌరా పార్టీ అధ్యక్షుడు శ్రీ యం సురేశ్‌బాబు, కార్మికధర్మ శ్రీ వై రామకృష్ణ సంయుక్త కార్యదర్శి శ్రీ పి రాధాకృష్ణ ఇటీవల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎస్. ఆర్ మూర్తిని కలుసుకొని జంటనగరాలలోని హోటళ్లలో కాఫీ, టి, తిను బండారముల ధరలు 80 శాతం తగ్గించేటు చూడాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

హోటల్ యజమానులకు కాఫీ, టి, తినుబండారముపై 60 శాతం వరకులాభం కస్తుందనీ అది చాలక ధరలు ఇంకా పెంచడం అన్యాయమనీ వారన్నారు.

హోటళలో ధరల తగ్గింపు ప్రభుత్వ పరంగా సాధ్యంకాని పక్షంలో ఈ నెల 16 నుండి జంట నగరాలలోని హోటళ్ల వద్ద సచివాలయం వద్ద కలెక్టరు కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని వారా విజ్ఞాపన పత్రంలో తెలియ జేశారు.

సూర్యరశ్మినుండి చౌకగా విద్యుత్

న్యూయార్క్, మే 15 (ఎ ఎస్.పి)

సూర్యరశ్మినుండి చౌకగా విద్యుతును ఉత్పత్తి చేయడం మరో 15 సం వత్సరాలలో సాధ్యమౌతుంది ఒక కలోరాటు ఎమ్మెర్జ్ కిని ఉత్పాదనచేసే సౌర విద్యుత్ పథాలను తయారుచేయ డానికి ఇప్పటివరకు ప్రకారం 20 వేల డాలరునుండి లక్షడాలర్లవరకు అవుతు ంది కాని ఇకముందు రూపొందే కొంపద్ధతులద్వారా 500 డాలర్లకే వాటిని తయారుచేయవచ్చు. ఇంత కాలంగా న్యోమపరిశోధనల సందర్భ ములో మాత్రమే అత్యంత వ్యయ ప్రయాసతోకూడిన ఈ సౌర విద్యుత్ పథాలను వాడుతున్నారు ఇకముందు వీటిని చౌకగా తయారుచేసే అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇళ్ళలోనూ, వ్యాపార సంస్థలలోనూ కూడా ఈ రకమైన విద్యుత్ పథాలను వాడవచ్చు

నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) నేషనల్ సైన్స్ ఫౌండేషన్లు ఇందుకు సంబంధించిన పరిశోధనా కృషినిర్వహిస్తున్నారు

మహార్ దళ స్థాపన దినోత్సవాలు

న్యూఢిల్లీ, మే 15

సైన్యంలో మహార్ దళం ఎర్పాటై ఇప్పటికి 28 సంవత్సరాలు అయింది. ఈ సందర్భంగా దిల్లీరంగంలో ఒకానొక చోట ఈ దళం తాలూకు రజతోత్సవాలు జరిగాయి ప్రత్యేక సైన్య సమ్మేళనానికి మహార్ దళ ప్రధానాధికారి మేజర్ జనరల్ కె వి కృష్ణారావు అధ్యక్షత వహించారు ఆయన తమ ప్రసంగంలో గత పాతికేళ్లలో జరిగిన వివిధ యుద్ధాలన్నింటిలో ఈ దళం పాలొన్నదనీ మంచి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకొన్నదని 1972 లో లిపాలోయలో జరిగిన యుద్ధంలో ఈ దళం ప్రదర్శించిన ధైర్యసాహసాలు అపూర్వమైనవని కాంగోలిలో శాంతి స్థాపనకై యున్న బిడ్ సేవన్స్ సమితి చేసిన కృషిలో తుదళం అత్యంత ప్రముఖ పాత్ర నిర్వహించిందనీ అన్నారు

గత పాతిక సంవత్సరాలలోనూ అపూర్వ ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు గాను ఈ దళానికి తొమ్మిది పతకాలు లభించాయి.

సికింద్రాబాద్‌లో పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మే 15

సికిందరాబాద్‌లోని లోయిగూడా బన్సీలాల్‌పేట బాలసీ లోకపూర్, పద్మారావునగర్, దిల్కుషలూడా, సీతాఫల్ మండి, ఉప్పర్ టిప్పీ శ్రీనివాసనగర్ కాలనీ, కాయిదాబాగూడా మహమ్మదీగూడా, సంజీవపురం, కొత్త అశోక్‌నగర్ అంబర్‌పేట మొదలయిన అరు పదకొండు వార్డు ప్రాంతాలలో పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతారు

నగర కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె సుబ్రహ్మణ్యం అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ శ్రీరామ్‌రావుకు ఇందుకు సంబంధించిన బాధ్యతలు అప్పచెప్పారు

ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని సంక్షేమ సంఘాలు, యూత్ క్లబ్‌లు మహిళా మండలులు చిన్న పిల్లల పాఠశాలలు, ఎర్పాటు చేస్తారు ఉపాధికల్పనకు ఉపయోగించే టెస్ట్ రైటింగ్, ఆటో రిక్షా డ్రైవింగ్, కార్పెంటింగ్ మొదలయిన వృత్తి శిక్షణలుకూడా ఇస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలకు 60 వేల రూపాయలు కేటాయించింది కార్పొరేషనికూడా ఇంతకు సమానమైన మొత్తాన్ని భరిస్తుంది.

రాష్ట్రంలో కొత్తగా 9 కంపెనీలు నమోదు

హైదరాబాద్, మే 15

గడచిన ఏప్రిల్ నెలలో అందుపడేకలో కొత్తగా తొమ్మిది కంపెనీలు నమోదయ్యాయి ఈ కంపెనీలు అధీకృత మంచిన బాటా మూలధనం కోటి 20 లక్షల రూపాయలు

ఈ కంపెనీలలో ఒకటి పబ్లిక్‌లిమిటెడ్ కంపెనీ మిగిలిన ఎనిమిది ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ఈ తొమ్మిదికంపెనీలలో ఆంధ్రప్రదేశ్ టెక్సటైల్‌లిమిటెడ్ అనే కంపెనీ బాలా పెద్దది, కోటి రూపాయలు అనుమతించిన బాటా మూలధనంతో ఈ కంపెనీ నమోదైంది ఇది తోళ్ళ వ్యాపారం చేస్తుంది

సమీక్షా మాసంలో ఒక ప్రైవేటుకంపెనీ మూతపడింది 1968లోని కంపెనీ చట్టం నిబంధనలు ఉల్లంఘించిన ఆ కంపెనీ, దాని అధికారులపైన ఎనిమిది అభియోగాలు తీసుకొనివచ్చారు. విచారణలోఉన్న అన్ని అభియోగాలపై తీర్పుకెక్కారు వేరసులకు రూ 950/- ల మేరకు జరిమానాలు విధించారు.

మేడిచల్ సమితిలో ఎరువుల పంపిణీ కమిటీల ఏర్పాటు

మేడిచల్, మే 15

మేడిచల్ పంచాయత్ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ కె వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది

ఉపాధ్యక్షుడు శ్రీ లక్ష్మణరావు, తుర్కపల్లి బొల్లారం సర్పంచ్ శ్రీ రామచంద్రారెడ్డి సమితి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

సమితిస్థాయిలో, గ్రామాల స్థాయిలోనూ ఏర్పాటు చేసిన ఎరువుల పంపిణీ కమిటీలను ఈ సమావేశం ఆమోదించింది

మేడిచల్ జూనియర్ కాలేజీలో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగేటు చూడాలని సమితి అధ్యక్షుడు, సభ్యులు నిర్ణయించారు

బడిలో అయిన విడివో శ్రీ రాజిరెడ్డి సమితి చేసిన సేవలను ఈ సమావేశం పశంసించింది.

రైల్వేసిబ్బంది కోర్కెలకు రేడియోస్టాఫ్ ఆఫిస్టుల సంఘం మద్దతు

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

బోనస్‌కోసం రైల్వే ఉద్యోగుల కోర్కెలకు ఆకాశవాణి స్టాఫ్ ఆఫిస్టుల సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది ఆకాశవాణి ఉద్యోగులకుకూడా బోనస్ చెల్లించాలని కోరింది.

రైల్వేలు లాభాలు ఆర్జిస్తున్న పరిశ్రమ కాబట్టి బోనస్‌కై రైల్వే సిబ్బంది కోర్కె పూర్తిగా సమర్థనీయమైనదని ఆకాశవాణి స్టాఫ్ ఆఫిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆలోక్ బాజ్‌పాయ్ నిన్న ఒక ప్రకటనలో చెప్పారు. ఇప్పుడు ఆకాశవాణికూడా లాభాలు ప్రకటనల ప్రసారం ద్వారా లాభాలు ఆర్జిస్తున్నదని ఆయన అన్నారు

కుబుద్ధంగా సాగిస్తున్న బ్లాక్ మార్కెటియన్ కార్యకలాపాలను అణచివేయడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను తీవ్రంగా విరసిస్తూ అరెస్టుచేసిఉన్న రైల్వే సిబ్బంది వాయకులను విడుదలచేసి, చర్చలు తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వం దర్శలు గెలకొనవలదని ఆ ప్రకటనలో ఆకాశవాణి తెలియజేశారు.

అధిక రక్తపుపోటువల్ల చౌఎన్‌లై అస్వస్థత

పెకింగ్, మే 15 (ఎ ఎస్ పి)

చైనా ప్రధాని చౌఎన్‌లై అధిక రక్తపు పోటుతో అస్వస్థులుగా ఉన్నారనీ, ఆయన ఎక్కువగా తిరగకూడదని డాక్టర్లు సలహా ఇచ్చారనీ ఇక్కడ దౌత్యవర్గాలవారు తెలియజేశారు.

పెకింగ్ పర్యటనను పూర్తిచేసుకొన్న పాకిస్తాన్ ప్రతినిధివర్గంతో ఈ వర్గాలవారు మాట్లాడారు ఇటీవల చౌఎన్‌లై అనారోగ్య కారణం చైనీస్ వర్గాలవారు ఇంతవరకు దృవపరచలేదు

వయోభారంవల్ల చౌఎన్‌లై నలతగా ఉన్నారని మట్టుకే ఇంతకుముందు చైనీస్ వర్గాలవారు ప్రకటించారు. చౌ వయస్సు 78 సంవత్సరాలు.

చౌఎన్‌లై రక్తపుపోటు వ్యాధిని గురించి ఒక పశ్చిమదేశ జర్నలిస్టు చైనీస్ అధికారులను అడిగారు. "మీకు ఆయన చౌ వయస్సు వచ్చినప్పుడు తెలుస్తుంది" అని చైనీస్ అధికారులు సమాధానం చెప్పారు.

ఇటీవలి కాలంలో చౌఎన్‌లైని కలుసుకున్న ఇతరులుకూడా ఆయన ఆరోగ్యాన్ని గురించి ఇంచు మించు ఇదేవిధమయిన సమాచారం తెలియజేశారు. ఎక్కడ ఎత్తైన ప్రదేశాలకు వెళ్లవద్దని చౌఎన్‌లైకి డాక్టరు సలహా ఇచ్చినట్లు వారు చెప్పారు రక్తపుపోటు ఎక్కువగాఉండటమే ఈ సలహాకు కారణమని భావిస్తున్నాడు.

చెత్తప్రోగులో దొరికిన పచ్చల స్వర్ణహారం

బెంగుళూరు, మే 15 (పి టి ఐ)

విరసేద వృద్ధురాలు ఒకరికి ఇక్కడి చెత్తప్రోగులో పచ్చలు తాపడం చేసిన ఒక స్వర్ణహారం దొరికింది హారం యాజమని కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

వృద్ధురాలు తనకు దొరికిన అతర జాన్ని, జాగ్రత్తపరుచుకొని డబ్బుఇచ్చే ఒక వ్యాపారస్తుడి దగ్గరికి వెళ్ళింది అతడు పందరూపాయలు ఇవ్వజూపాడు అంతకంటే ఎక్కువ రావచ్చునని అశపడి వృద్ధురాలు బేరం పెంచింది వ్యాపారస్తుడు అంతకంటె ఎక్కువ ఇవ్వన టూ, పోలీసులకు అప్పజెపుతానని బెదరించాడు వృద్ధురాలు కోపాలు పెట్టింది దానితో అక్కడ జరిగినదంతా వృద్ధురాలనీ, వ్యాపారస్తుడనీ పోలీసులకు అప్పగించారు

స్వర్ణహారం జరీదు 40వేల రూపాయలదాకా ఉండవచ్చునని, హారం యజమాని కోసం వెతుకుతున్నామనీ పోలీస్ కమిషనర్ శ్రీ ఎమ్. ఎల్ రంగనాథన్ విన్నర్రాత్రి పి.టి.ఐ విలేకరికి చెప్పారు.

సంజీవయ్య ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

హైదరాబాద్, మే 15

స్వర్గీయుడు జీవయ్యగారి సంస్మరణోత్సవ సందర్భంగా ఈనెల 11వ తారీఖు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ జి వెంకటస్వామి "సంజీవయ్య ప్రత్యేక సంచికను" ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఆయన పరోక్షంగా "సంజీవయ్య రాజకీయాలలో సత్సంప్రదాయాలకు, శ్రేష్ఠతలను కూడా ఆకరించేటట్లుచేసి మంచివంతలు వారు ఇలాటి ప్రత్యేకసంచికద్వారా వారి జీవితమంతా పజ్ఞను తక్కువగా తెలుసుకొనవచ్చు" అన్నారు

ఉస్మానియావిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. వరోతమరెడ్డి పథకు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య మంత్రులకు బాలసహాయకారిగా వుండేవారు దేశంలోని గణనీయమైన వ్యక్తులలో వీరొకరు ఆయన జ్ఞాపకాలు జాతి సంపద అని అగడం గణనీయ అన్నారు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు మాట్లాడుతూ "శ్రీ సంజీవయ్య జీవిత చరిత్రలు ఒక పునర్నిర్మాణంగా ప్రచురించాలనీ సంజీవయ్య జీవిత చరిత్రను కూడ ప్రచురించాలనీ" అన్నారు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్కింగ్ కమిటీ సభ్యులైన శ్రీ కె విశ్వనాథ్ శ్రీ సంజీవయ్య పరిపాలనాధ్యక్షతను కొనియాడారు

ఈ సమావేశ కార్యదర్శులైన శ్రీ పొదుమూది సాంబశివరావు శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవమునకై ముందు జరిగిన కార్యక్రమములను వివరిస్తూ "వేద యువతరం శ్రీ సంజీవయ్య అడుగుజాడలలో నడుచుకొనుటకు యిలాటి పథకాలు ఆదుపడుతుంటాయి." అన్నారు

శ్రీ వి. చక్రపాణి వందన సమర్పణ చేస్తూ "హైదరాబాదులో స్థాపింపబోవుకేంద్ర విశ్వవిద్యాలయమును శ్రీ సంజీవయ్య పేరు మీద నామకరణం చేయాలి" అని ప్రతిపాదించారు ఈ ప్రతిపాదనను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

గెరిల్లాల విడుదల కోరుతూ 90 మంది బాలల అపహరణ

టెల్‌అవీవ్, మే 15 (ఎ.ఎస్ పి)

ఇజ్రాయిల్‌లోని ఒక గ్రామ పాఠశాలలో చదువుతున్న 90 మంది బాలలను పాలస్తీనా గెరిలాలు నేడు అపహరించారు. భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 9.30 లోగా ఇజ్రాయిల్ జైళ్ళలో ఉన్న ఇరవై మంది పాలస్తీనా గెరిల్లాలను విడుదల చేయకపోతే యీబాలలను చంపివేయ గలమని గెరిలాలు బెదిరించారు.

బాలలను అపహరించడానికి ముందు గెరిల్లాలు కాల్పులు జరపగా వారి ఇద్దరు పిల్లలను చంపారు. పశికందులు కడలి వెళ్ళిపోయారు.

ఇజ్రాయిల్ అంగీకారం

20 మంది గెరిల్లాలను విడుదల చేసి, 90 మంది బాలలను విడిపించుకోవడానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం అంగీకరించినట్లు టెల్ అవీవ్‌లో నేడు సాయంత్రం ప్రకటించారు.

అర్జెంటీనాకు రసాయనాల ఎగుమతి అవకాశాలు

న్యూఢిల్లీ, మే 15

పారిశ్రామిక రసాయనాలు, మందులు, సబ్బులు ఎగుమతుల అభివృద్ధి మండలి ప్రతినిధివర్గం అర్జెంటీనాకు మనరసాయన పరిశ్రమ ఉత్పత్తులు ఎగుమతులను పెంచడానికి గల అవకాశాలను పరిశీలించేందుకు ఈనెల 6వ తేదీనుంచి 9వ తేదీవరకు బ్యూనస్‌ఐర్స్ సందర్శించింది మనదేశం మంచిరసాయనాలు దిగుమతిచేసుకొంటున్న వ్యాపారస్తులను, రసాయనాల దార్లను ఈ ప్రతినిధివర్గం సభ్యులు కలుసుకొన్నారు మనదేశంనుంచి రసాయనాలు కొనగోలు చేయడంపట్ల వీరు మంచి అసక్తి కనపరిచారు.

ఈనెల 9వ తేదీన భారత ప్రతినిధి వర్గం సభ్యులు పత్రికావిలేకరుల గోష్ఠిలో పసంగించారు. భారత అరిటిలా దేశాల మధ్య రసాయనాలు, సాంకేతిక, రంగాలలో సహకారానికిగల అవకాశాలనుభారత రాయబారి శ్రీ మదన్‌మోహన్ ఖురానా ఈ సమావేశంలో వివరించారు. భారతదేశంలో రసాయనాల తయారీ పరిశ్రమ సాధించిన అభివృద్ధి గురించీ, ఈ పరిశ్రమ ఎగుమతి పాటవం గురించీ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు భారత ప్రతినిధివర్గం నాయకులు శ్రీ దినేష్ ఝువేరీ సమాధానం చెప్పారు

భారతదేశంలోని మందులు,రసాయనాల తయారీ పరిశ్రమల అభివృద్ధిని వివరించి డాక్యుమెంటరీ చిత్రాలు రెండింటినిఈసమావేశంలో ప్రదర్శించారు.

రాష్ట్రంలో మరి 25వేలు మరమగ్గాల ఆవశ్యకత

సిరిసిల్ల సమావేశంలో వివరణ

సిరిసిల్ల, మే 15

కరీంనగర్‌జిల్లా సిరిసిల్లలోని శ్రీ మార్కండేయ కళాపరిషత్‌నందు ఇటీవల పవర్‌లూమ్ సహకార సంఘాల సమావేశము శ్రీ వి జి గూడ అధ్యక్షతన జరిగినది. శ్రీ తుమ్మల రాజమల్లయ్య సభ్యులకు స్వాగతంచెప్పారు

శ్రీ బిలవేరి ప్రసాద్ పవర్‌మగ్గాల కేంద్ర సహకార సంఘము యొక్క ఆవశ్యకత, దాని స్థాపనలో కలిగిన ఇబ్బందులు గురించి వివరించారు. శ్రీ పంతం పాపయ్య ప్రసంగిస్తూ మన రాష్ట్రమునకు కేటాయించబడిన 12400 మగ్గాలు 4వ పంచవర్ష ప్రణాళిక అంతిమదశలో పూర్తిగా వినియోగించుకోబడినవనీ, గత పది సంవత్సరాల నుండి కొందరు పవర్ మగ్గాలను వినియోగించుచుండటమూ రాష్ట్ర ప్రభుత్వము మందకొడిగా వ్యవహరించుట వలననూ, దేనేత పారిశ్రామికులకు అపారనష్టము కలిగినదనీ, చెప్పారు. ఆదేపు పెంటయ్య మాటాడుతూ అందరూ సమైక్యంగా కృషిచేసినలో ఈ పవర్‌మగ్గాల పరిశ్రమ అతిశీఘ్రంగా అభివృద్ధి చెందగలదని తెలిపినారు. శ్రీఅలాల గంగారాం, శ్రీ పతిపాక యెల్లయ్య, శ్రీ గర్రాసు గంగారాంలు తమ ప్రాథమిక సంఘాలకు కలుగుచున్న ఇబ్బందులు తెలియజేస్తూ బాధ విచారణకై తగు కృషి చేయవలసిందిగా కోరినారు శ్రీ చెన్న జ్ఞానోజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఎగుమతి విధానము క్రింద ప్రతిమగ్గానికి రు. 5,500,00 చొప్పున వస్త్రాలు ప్రతి సంవత్సరానికి ఎగుమతి చేయుటకు గాను జారీ చేయబడిన ఆర్డరు గురించి మరియు దాని పరిణామము గురించి తెలియ జేసినారు మరో 26000 పవర్‌మగ్గాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టుటకు బ్యాంకుల ద్వారా ఋణములు ప్రాథమిక సంఘములకు లభింపజేయుటకు తగు ప్రయత్నము కేంద్ర సంఘము చేయుచున్నదని తెలిపినారు. ఆ తరువాత కేంద్ర సంఘమునకు పదిమంది బోర్డును నామినేటు చేసినందులకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించ వైనది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి గాను ఏర్పరచిన నిధి నుండి కనీసము 2 కోట్ల రూపాయలు ఈ పవర్ మగ్గాల పరిశ్రమకై వినియోగించ వలసిందిగా కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు కరీంనగర్ జిల్లా నుండి కేంద్రసంఘమునకు 80 ప్రాథమిక సంఘములు సభ్యత్వము పొందినవి శ్రీ సిరిపురం రామస్వామి సభకు వందనసమర్పణ చేశారు.

బియ్యం రవాణాపై ఆంక్షల రద్దు కూడదని చిల్లర వర్తకుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 15

స్వార్థపరులు ఒత్తిడికిలోనై రాష్ట్రంలో బియ్యం రవాణాపైగల ఆంక్షలను రద్దు చేయరాదని చిల్లరవర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైల్వేసిబ్బంది సమ్మెవల్ల నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండాన్ని సాధ్యంగా తీసుకొని రాష్ట్రంలోని వివిధ మండలాల మధ్య బియ్యం రవాణాపైగల ఆంక్షలు రద్దుచేసి స్వేచ్ఛావ్యాపారానికి అనుమతించాలని ధాన్యం టోకువర్తకుల సంఘం ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా కోరారు.

ఎగుమతులు అనుమతించడంవల్ల ఇప్పటికే బియ్యం ధరలు అకాశాన్నంటుతున్నదనిపేర్కొంటూ గత వారంరోజులలో బియ్యం ధర క్వింటాలుకు ఇరవైరూపాయలు పెరిగిపోవడాన్ని దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు.

రైల్వే సమ్మెవంటి అత్యాకస్మిక ప్రతిస్పందనలను చూచి ప్రభుత్వం తెలివితక్కువతనంతో వ్యవహరించరాదనీ, ప్రగతిశీలమైన తన విధానాలను ప్రభుత్వం మార్చుకోరాదనీ బియ్యం రవాణాపై గల ఆంక్షలను రద్దుచేయరాదనీ చిల్లర వర్తకుల సంఘం ఆశిస్తున్నదని శ్రీ జగన్నాథం ఒక ప్రకటనలో అన్నారు.

జూన్ నెలకు 2 లక్షల 80 వేల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, మే 15

1974 జూన్ మాసం నిమిత్తం రెండు లక్షల 80 వేల టన్నుల చక్కెర విడుదల చెయ్యాలని భారత ప్రభుత్వం ఆదేశించింది ఇందుకు బదులు 90 వేల టన్నుల చక్కెర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మడానికి 90 వేల టన్నుల చక్కెర స్వేచ్ఛా నివహిలో అమ్మడానికి ఉద్దేశించబడింది

వివాహం

సికిందరాబాద్‌లోని ఆలుగడ్డబావి పాంతంలోని బక్కమతి రామయ్య దంపతులు తమ తృతీయ కుమార్తె చి॥ సౌ॥ కళావతిని కి॥ శ్రీ. గుమ్మడి భాగయ్యగారి మనుమడు చి॥ పద్మారావుకు ఇచ్చి ఈ నెల 18 వ ఉదయం 10.38 గంటలకు తమ గృహం వద్ద వివాహం జరిపించారు పలువురు బంధుమిత్రులు ఈ ఉత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

విజయవాడలో తపాలా కార్యాలయంవద్ద ప్రదర్శనలు

విజయవాడ, మే 15 (పి టి ఐ)

బకింగ్‌హామ్ పోస్టాఫీసు ఎదుట వేలాది ఉద్యోగం వందమంది ప్రదర్శనలుచేసి, తపాలాసిబ్బంది ఉత్సవాలకు తీసుకువెళ్ళకుండా అడ్డుకొందడానికి యత్నిస్తున్నారు. బస్తీ ప్రదర్శకులను ఉత్సవ అక్కడినుండి పంపివేసారు. పత్రికలు బయ్యాలా కొనకపోగింది.



హైదరాబాదు చిక్కడపల్లిలోని
రమేష్ టెక్స్‌టైల్స్ వారు
అంత స్వల్ప ధరలకు ఎలా
విక్రయించ కలుగుతున్నారు?

హైదరాబాదు మే 14

"అది అసాధ్యం" అన్నారు మా బాగా దారు. అంత నాణ్యమైన వస్త్రాలను స్వల్ప ధరలకు విక్రయిస్తున్నారంటే వారు నష్టం లేక పోతున్నారు. కాని అది నిజమే! అంత స్వల్పధరలకు నాణ్యమైన వస్త్రాలను ఎలా అమ్మగలుగుతున్నారు? అనే ఆశ్చర్యకరమైన విషయమే!

మా మేనేజింగ్ డైరక్టర్ శ్రీయుత కె రందీప్ ముల్కంగారు మూడు కారణాలవల్ల అంత స్వల్ప ధరకు విక్రయించ గలుగుతున్నామని బాగా దారులందరికీ తెలియజేశారు

ఒకటి:- మేము కొనుగోలులో ఒకే లాటులో కొంటాము

రెండు మేము డబ్బు చెల్లించికొంటాము అలా కొనుటవల్ల అనవసర కొల్కంగ తగ్గింపు లభిస్తుంది

మూడు:- మేము తక్కువ లాభాలనే అశిస్తాము

ఈ మూడు కారణాలవల్ల మేము అలా విక్రయించగలుగుతున్నామని శ్రీ రవీందర్ బాగుకుదారులకు తెలియజేశారు. అదే మా యదార్థమైన తగ్గింపు అమ్మకమని వారు తెలియ జేశారు.

పెండ్లి కుమార్తెల ఊహాప్రపంచం!
ప్రత్యేకించబడిన గొప్ప శ్రేణిలో
బనారసు * కంచి * గద్వాల మరియు ఇతరరకాల చీరెలు
ఇంకా సూటింగులు మరియు షర్టింగులు లభిస్తాయి.
విచ్చేయండి!
జి. మల్లయ్య
వత్తర్‌గట్టి, మసీదువెనక. హైదరాబాదు.
ఫోన్ : 48704

వివాహాది శుభకార్యములకు
విచ్చేయండి!
అద్భుత రకాల ఆకర్షణీయమైన అధునాతన చీరెలు, పావడాలు
వెంకటరమణ
గదాపల్లి హౌస్
జనరల్ బజార్ - సికిందరాబాద్, ఫోన్: 73548
స్పెషలిస్టులు:-
బనారసు • కంచి • ధర్మవరం • బెంగుళూరు • అర్ని
పోచంపల్లి ప్యూర్ సిల్కు చీరెలు
ఇంకా కాటన్ ప్రింటెడ్ చీరెలు

అందమైన రకాలలో
పెళ్ళి సూటింగులు
అన్నిటికన్నా అత్యుత్తమమైనది
ప్రముఖ మిల్లులలో పేరెన్నికగన్నవి
TEREX Shopping Centre
అబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్: 58092.

ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్
ఫర్ ది సెమి-అరిడ్ ట్రాపిక్స్
1-11-256, బేగంపేట, హైదరాబాదు-500016 (ఆంధ్ర ప్రదేశ్)

హైదరాబాదు - బొంబాయి రోడ్డుపై పటన్‌చెరువు దగరలోగల ఇనిస్టిట్యూట్ పారంలో ఒకటి లేదా రెండు సంవత్సరాల కాంట్రాక్టుపై సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలకు దిగువ యోగ్యతలుగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కనీసం 8-వ సంవత్సరాల సర్వీసుగల ఎక్స్ సర్వీస్‌మెన్ మరియు మెడికల్ లేదా క్రమశిక్షణా కారణాలవల్ల డిస్చార్జి చేయబడనివారు.
2. ఇంగ్లీషు మాట్లాడుట మరియు అర్థం చేసుకొనుట.
3. కనీసం 5' 4" ఎత్తును కలిగుండాలి మరియు ఆరోగ్యము తగినట్లుండాలి
4. హైదరాబాదు-బొంబాయి రోడ్డుపై పటన్‌చెరువుదగ్గర గాని లేదా సమీపంలో గాని నివసించుటకు ఇష్టపడాలి.
5. వయస్సు-40 సంవత్సరాలలోపు

ప్రారంభ వేతనం నెలకు రు. 200/- లు మరియు 15% ఇంటిఅద్దె అలౌన్సు గలదు మూడునెలలు ప్రొబేషన్ గడువు వుంటుంది ఈగడువు అవసరమయితే పొడిగింపబడును దరఖాస్తులను అడ్మినిస్ట్రేటరుకు దరఖాస్తుచేయాలి మరియు కవరుపై సెక్యూరిటీగార్డు ఉద్యోగానికి దరఖాస్తు అని పేర్కొనాలి దరఖాస్తులను ఈ ప్రకటన పచురించిన తేదీనుండి 10 రోజులలోగా అందజేయాలి.

టన్నులు
టకు అమోదిస్తే
సీలు చేయబడిన టెండర్లు
తేదీ ఉదయం 11-00 గంటలలోగా
ఈ కార్యాలయమునకు చేరునటు కోరబడు తున్నవి. సీలువేయబడిన టెండరు అదే రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరయ్యే టెండరుదార్ల సమక్షంలో తెరువబడును

జి ఐ వార్పర్ వైర్ 12×14 జి ఇప్లయ్ 4) 10 సె. మీటరులో వార్ప్ పై స్పెసిఫికేషన్ వార్ప్‌డ్ వైర్‌కు పథకం చేయుటకు అభిలషించే అమోదిత కంపెనీల వారంగల్‌కు సరఫరా చేయుటకు టన్ను ఒకటికి రేటును పేర్కొనాలి.

టెండరుకు రు 2000/- లు లేదా నేల రూపాయలు మాత్రమే ఎరవాకు పెట్టాలి డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, వరంగల్ కౌంటీకు చెల్లించునట్లుగా సీల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు హన్మకొండ బ్రాంచిలో డిమాండ్ డ్రాఫ్టు తీసి పంపాలి.

టెండరు ఏ ఇతర నిబంధనలకు పేర్కొనవారు. మరియు నిబంధనలకు వ్యతిరేకంగా వచ్చే టెండర్లు తిరస్కరించబడును.

గెలుపొందిన టెండరుకు డిమాండ్ డ్రాఫ్టు అడిరోజున వాపసు చేయబడును.

పూర్తి క్వాంటిటీ వార్ప్‌డ్ వైర్ తక్కువగా 1974 మే నెం ఆలరుకల్లా పూర్తి చ్చాలి

సం/- డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్
వరంగల్ సౌత్, వరంగల్

(DIPR & T-152/74)

(పి టి ఐ)

— [illegible] సమ్మె సత్వర పరిష్కార [illegible] "శాంతి దే నిమిత్తం [illegible] సమయంలో అయిలదేరి కావలసిం.ది" అని కేంద్ర ఉపమంత్రి యాదవ్ ముఖ్యమంత్రులకు పోలీసుసారీ నాయకులకు మధురమాయే సిన్న [illegible] పిలుపునిచ్చారు.

"సమ్మె కొనసాగిస్తే [illegible] గెసేకరి ప్రభుత్వాలకు నాయకత్వం వహిస్తున్న అత్యుత్తమనేతలకూ తరణాపిదీ కార్మికులతో [illegible] సమాదానం ఉన్నదని పతికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

సమ్మె సంక్షోభం సాధారణపట రాష్ట్రపతి "అత్యంత ఆసక్తి" చూపినట్టు ఆయన చెప్పారు రాష్ట్రపతితో మొన్న సమావేశమైన ప్రతిపక్ష నాయకులలో ఆయన కూడా ఉన్నారు.

"ద్వంద్వ విధానాన్ని" అనుసరిస్తున్నట్టు ప్రభుత్వంపై ఆయన ఆరోపణ చేశారు. "ముందుగా సమ్మె సమసిపోవాలని పట్టపట్టవద్దు. కార్యాచరణ సంగతితో చర్చల ప్రారంభించండి– ఇదే నేను ప్రభుత్వాన్ని కోరేది" అని శ్రీ లిమాయే చెప్పారు.

ప్రభుత్వం కొద్దిగా సడలినట్టు చెప్పి ప్రదర్శిస్తే పరిష్కారం సాధ్యమని చర్చల ప్రారంభిస్తే సంక్షోభానికి మార్గం కనిపించగలదని ఆయన చెప్పారు.

శ్రీ డాంగేకు రాసిన లేఖను ప్రస్తావిస్తూ, దానిలో అనేక విషయాలు పరిశీలించలేదని ఆయన చెప్పారు. "పరిపూర్ణమైన బహుళ అభ్యంతరాలున్నవని మాత్రమే చెప్పాను. ప్రధాని, రైల్వే మంత్రి పత్రికలలోని వైరుధ్యాలను ఉదహరించాను" అని శ్రీ లిమాయే చెప్పారు.

ట్రక్కులలో వేలాది మంది చేరవేత

బొంబాయి, మే 15 (పి టి ఐ)

శివారు ప్రాంతాల నుండి బొంబాయి నగరంలోకి వచ్చే ప్రయాణీకులను చేరవేయడానికి ట్రక్కులు వది లేం ప్రయాణాలు చేశాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

మూర్తు దిశలో మాటుంగా వద్ద పశ్చిమ హార్బర్ వద్ద నిలబడి ఈ ట్రక్కుల రాకపోకలను లెక్కించారు.

బొంబాయిలో వదిలే మునిసిపల్ సంస్థ బెస్టు బస్సులు 1250 కాక ఈ ట్రక్కులు కూడా ప్రయాణీకులను చేరవేసుగాయి. బెస్టు బస్సులు అదనపు బస్సులను వడుపుతున్నారు.

ఎరువులకొరకు బీహార్ విద్యార్థులకు విదేశాల నుండి ధనసహాయం

కేంద్ర ఉపమంత్రి యాదవ్ ఆరోపణ

పాట్నా, మే 15 (పి టి ఐ)

బీహార్ విద్యార్థులు ఆందోళనకు విదేశాల నుండి ఆర్థిక సహాయం అందినదని కేంద్ర ఉపమంత్రి శ్రీ డి పి యాదవ్ ఆరోపించారు.

మోఫీర్‌లో ఆదివారం నాడు జరిగిన సంమేళనంలో ఒక పత్రికా విలేకరి యుతంగా ఉంటూ పుట్టుకున్న కాంగ్రెస్ వాదులపై మేడ మీదనుండి రాళ్ళు విసిరారని ఆ తరువాత కొంది మంది విద్యార్థులతో కూడిన గుంపు ఒకడ కర్రతో తారిపై దాడి చేసి 81 మందిని గాయపరచినదని శ్రీ యాదవ్ అన్నారు.

పురుల, పోలీసులతో కలిసి వివారించడానికై తాను, బీహార్ పరిశ్రమల మంత్రి సర్యూనారాయణ్ పోతున్నప్పుడు, తండాదుతున్నారని శ్రీ యాదవ్ అన్నారు.

బీహార్ పి సి సి కార్యదర్శి పత్రికలో శ్రీ యాదవ్‌కు కూడా గాయాలు తగిలినట్టు పేర్కొన్నారు.

మోఫీర్‌లో జాతీయ అధ్యక్షుడి ఒక ప్రకటన కారణంగా ఆదివారం సంఘటనలకు విద్యార్థులు ఎమ్మాత్రం బాధ్యులు కాని పేర్కొన్నారు. శ్రీ యాదవ్ ఇతర కాంగ్రెస్ నాయకుల దూరదృష్టిలేకుండా కులపాతిపదికపై ఉపన్యాసాలు చేసారన్నారు. రేవ్యగోట్టాలపై పెగా అంతకుముందు రోజున కాంగ్రెస్ కరాయికెత్తిన గూడాలు సమితి కార్యాలయాన్ని తగులబెట్టినందువల్ల ఉద్రిక్తత వెరణలు నెలకొని ఉన్నదని పేర్కొన్నారు.

పట్టణంలో జీవితం ఉద్రిక్తంగా ఉన్నదని ముందే తెలిసినంటే తాను ఉరేగింపు జరిపించి ఉండేవాడనే కాదని పరిశ్రమల మంత్రి జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కష్టించడంలో ఆసక్తి ఎవరికీ లేకపోతే దేశం ఏమయ్యేట్టు?

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆవేదన

తిరుపతి, మే 15 (పి టి ఐ)

విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి లేదు. కాని సర్టిఫికెట్లు కావాలి ఉద్యోగులకు లోపించడంలో ఆసక్తి లేదు లేదు కాని యువజన సంక్షేమశాఖ కార్యక్రమాలకు పనిచేయడం అక్కరలేదు పెచ్చువేతనాలు కావాలి [illegible] పొలాలదున్నడం ఇష్టంలేదు ఎలక్ట్రిసిటీ వగైరా సాయంకావాలి–పరిస్థితి ఈవిధంగా ఉంటే, దేశం సంపన్నం ఎలాగవుతుందో? అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎమ్. సి. శేషసాయి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృత విభాగంలో మొన్న జరుగుతున్న ప్రదర్శనలో పాల్గొన్న సందర్భంగా తమ వేదనను వ్యక్తపరిచారు.

సర్టిఫికెట్లు కార్యాలయాలకు ఇచ్చేటప్పుడు విద్యార్థులు సరిపోయేటట్టు అర్థసేతప్పు, ఎలాగైనా సమంపార్జన కాదనేవే విద్యార్థుల అసంతృప్తికి తీవ్రతరమయినవిద్యాకోసం వారు విద్యాలయాలకు రావడం ప్రభుత్వం కోటకొందిరూపాయలు ఖర్చుచేయడంలో అర్థంలేదని మంత్రి అన్నారు.

ఈ రకమయిన వైఖరి మార్చుకోవాలని, మనిషిచేయడంపట్ల విద్యార్థులు సంపట గౌరవ భావన ఉండాలని మంత్రి హితవు చెప్పారు.

భారతమాతా సేవా సంఘం కార్యవర్గం

సికిందరాబాద్, మే 15

సికిందరాబాద్ బాగాగూడాలోని భారతమాతా సేవాసంఘం కార్యవర్గ తక్కువలుగా క్రింద్రాదు ఎన్నికయినారు.

శ్రీయుతులు బి. కృష్ణ (అధ్యక్షుడు) టి వెంకట్రయ్య (ఉపాధ్యక్షుడు) ఎమ్. లక్ష్మీనారాయణ (ప్రధాన కార్యదర్శి) ఎ. పితల్ (సహాయ కార్యదర్శి) జి. సి. జాగేందర్ కోశాధికారి.

అక్టోబర్‌లో చివరి పి.యు.సి. పరీక్ష

హైదరాబాద్, మే 15

పి.యు.సి పరీక్షలు వచ్చే అక్టోబర్–నవంబర్ ప్రాంతాల్లో చివరిసారిగా జరుగుతాయని ఆతరువాత పి.యు.సి పరీక్షలు ఉండవని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది.

ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ లేదా హయ్యర్ సెకండరీ లేదా హయ్యర్ సెకండరీ పరీక్షలలో తప్పి ఆ తరువాత ఉస్మానియా మెట్రిక్యులేషన్ (11 వ తరగతి) పరీక్షలో ఉత్తీర్ణులయినవారు వచ్చే జూన్–జూలై ప్రాంతాలో జరిగే పి.యు.సి పరీక్షలో మార్పోతత్వపు అవ్వడు తప్పినపక్షంలో అక్టోబర్–నవంబర్ ప్రాంతాలో జరిగే చివరి పి.యు.సి పరీక్షలో కూర్చొని కృతార్థులు కావచ్చని ఆతరువాత ఇక అవకాశం ఉండదనీ యూనివర్సిటి డిప్యూటి రిజిస్ట్రార్ ఒకప్రకటనలో తెలియజేసారు.

కారుప్రమాదంలో జియలాజికల్ సర్వే అధికారులకు గాయాలు

హైదరాబాద్ మే 15 (పి. టి. ఐ)

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన ముగురు అధికారులు ప్రయాణిస్తున్న కారు లారీని ఢీకొనగా వారుముగురు గాయపడారు అదే కారులో ప్రయాణిస్తున్న ఒక స్త్రీ మరణించింది. ఆ స్త్రీ అధికారులలో ఒకరి సోదరి అని తెలుస్తున్నది.

ఈ ప్రమాదం మొన్న ఇక్కడికి 98 కి.మీ దూరంలో సంభవించినది. గాయపడిన వారిని నిన్న మూర్యాపేట ఆసుపత్రిలో చేర్చి వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన అధికారులపేరు ఇవి: సూపరింటెండింగ్ జియలజిస్టు శ్రీ ఆర్. ఎస్. బోసు, సీనియర్ జియలజిస్ట్ ఎ. పి. రావు, జగన్నాథం. వీరు అక్కడకు పనిమీద శ్రీ కాకుళం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది.

గాంధీ పుట్టిన దేశమే ఇది నాటికకు ఐ. డి. పి. ఎల్ పోటీలలో బహుమతి

హైదరాబాద్, మే 15

హైదరాబాద్ సింథటిక్ డ్రగ్స్ రిక్రియేషన్ క్లబ్ వారు తనెల 5 నుండి 10వరకు నిర్వహించిన వజ్రం బాణక పోటీలో దర్శకత్వ ఆర్ థియేటర్ హైదరాబాద్ ప్రదర్శించిన "గాంధీ పుట్టిన దేశమే ఇది" నాటికకు ఉత్తమ ప్రదర్శన ఉత్తమపాత్ర పోషణ (శ్రీ జె. సిద్దప్ప నాయుడు) బహుమతులు లభించాయి శ్రీ డి. ప్రభాకర్ రచించిన ఈ నాటికలో సర్వశ్రీ జె. సిద్దప్ప నాయుడు పి. రమణారెడ్డి సి. వి. ఎన్. బి నులు, వై. నారాయణ వర ప్రసాదు ప్రదర్శనలు కూడా నచించారు. ఈ నాటిక నిర్వాహకులు నుంచి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణ బహుమతి అందుకున్నారు. ఐ. డి. పి. ఎల్. డివ్యూటి జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. కె. రామస్వామి బహుమతులు అందించారు.

పెడనుండి గ్యాసు తీసే యంత్రం

న్యూఢిల్లి, మే 15

ఈనాడు మనం రసాయన ఎరువులకు ఇంధనానికి తీవ్రమైనకొరత ఎదుర్కొంటున్నాము. ఈ పరిస్థితిలో పెడనుంచి గ్యాసు తీసే పాలకు పెదసంఖ్యలో ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఈ ప్లాంటులు వంటకూ, తాపానికూ, [illegible] న్యాయ ఇంధనం సమకూరడం కాకపోలాంకు స్వదేశరమైన ఎరువులకూడా లభ్యమవుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇంతవరకు ఇలాంటి ప్లాంటు 7 వేల మందు పరిశ్రమలు అయ్యాయి ఇవన్నీ బాగా పనిచేస్తున్నాయి.

మనదేశంలో వంటకు ఎడోవుమారు 10 కోట్ల టన్నుల కర్రలు ఉపయోగించడం అవుతున్నది ఇందువల్ల గ్రామ ప్రాంతాలలో వృక్ష సంపద నశించిపోతున్నది గ్రామాలు. చిన్న పట్టణాలలో వంటకు పేడతో చేసిన పిడుకలు ఉపయోగించడం ఎంతో కాలంగా అరుగుతున్నది పేడను ఇలా కాల్చివేయడంవల్ల పొలాలకు తగినంతగా ఎరువు లభ్యంకావడంలేదు.

సుమారుపదకు మనదేశంలో కొయ్యకలేళ్ళు 1971 లో సేకరించిన గణాంక వివరాలను బట్టి మనదేశంలో 22 కోటు 90 లక్షలకు పైగా పశువులు ఉన్నట్లు తెలిసింది. ఈ పశువుల మూలంగా సంవత్సరానికి 120 కోటి టన్నులకు పైగా పేడ లభ్యమవుతుందని అంచనా. ఇందులో సుమారు 40 కోట్ల టన్నుల పేడతో పిడకలుచేసి వంటచెరకుగా ఉపయోగించడం జరుగుతున్నది ఇలా కాక దీనిని ఎరువుగాచేసి ఉపయోగిస్తే అదనంగా సుమారు కోటి టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధ్యమవుతుంది. కాబట్టి గ్రామ పరిశ్రమల కమిషను సలహాపై పశుశాఖ నుండి, దేశంలో రెండువేల జిల్లాలలో పేడనుంచి గ్యాసుతీసే ఇరవైవేల ప్లాంటు నెలకొల్పాలని నిర్ణయించింది.

పశువులగాడి దేశీయంగా ఉత్పత్తికి ప్రోత్సాహం చేసేటప్పుడు మన గ్రామాలలో పేడను ఇంధనంగా ఉపయోగించడాన్ని అరికట్టేందుకు వ్యవసాయ పరిశోధనా వ్యవహారాల భారతీయ మండలి విధిమీదిన సంఘం ఒకటి తీర్మానించింది.

గ్రామ ప్రాంతాలలోని ఇళ్ళలో ఈ గ్యాసుపొయ్యల నిర్మాణానికి సిండికేటు బ్యాంకు ఆర్థికసహాయం చేస్తున్నది. ఇందు కోసం ఈబ్యాంకు భూమి, గ్రామపరిశ్రమల కమిషను సహకారంతో ఒకపథకం పారంభించింది ఈ పథకం విరివిగా వాడకంలోకి వచ్చేందుకు సిండికేటుబ్యాంకు రైతులకు ఋణాలు మంజూరు చేస్తున్నది సివిల్ ఇంజనీరు ఇంజనీరు ఎవరైనా ఈ ప్లాంటు నిర్మాణానికి సంబంధించిన పనులపేర్కొన్నయిషీ రచించడానికి సిద్ధంగా ఉంటే వారికి ఆ పని అప్పజెప్పాలనికూడా ఈ బ్యాంకు ఉద్దేశిస్తున్నది ఇంజనీర్లకు ఈ పనులలో భారీ గ్రామపరిశ్రమల కమిషను శిక్షణ ఇస్తుంది.

ఈబ్యాంకు నుంచి ఋణాలుపొందే రైతులకు, ఇతరులకు భూమి గ్రామ పరిశ్రమల కమిషన్ ఉచితంగా సాంకేతిక సహాయం చేస్తుంది ప్లాంటుకు రూ. 300/–లకు పైబడి బ్యాంకులవారు సబ్సిడీకూడా ఇస్తారు.

ఈప్లాంటు గ్యాసును తయారుచేయడమే కాక వ్యవసాయోత్పత్తి పెరగడానికికూడా బాగా దోహదం చేస్తాయి. ఈ ప్లాంటు తయారుచేసే గ్యాసుతో తక్కువ ఖర్చుతో హాగలేకుండా వంటచేసుకోవచ్చు.

గేయ, నాటక విభాగం నాటక ప్రదర్శనలు

హైదరాబాద్, మే 15

భారత ప్రభుత్వ గేయ, నాటక విభాగానికి చెందిన నాటక బృందం ఈ నెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీవరకు ఈ క్రింద పేర్కొన్న ఊళ్ళలో నాటక ప్రదర్శనలు ఇస్తుంది.

ఒంగోలు (మే 18.19వ తేదీలు), కొత్తపట్నం (మే 20,21వ తేదీలు), సింగరాయకొండ (మే 23వ తేదీ), కందుకూరు (మే 24వ తేదీ), కనిగిరి (మే 25వ తేదీ), పొదిలి (మే 26వ తేదీ), దర్శి (మే 28వ తేదీ), అద్దంకి (మే 29వ తేదీ), త్రిపురాంతకం (మే 30వ తేదీ), ఎర్రగొండపాలెం (మే 31వ తేదీ), దోర్నాల (జూన్ 1వ తేదీ), గిద్దలూరు (జూన్ 3వ తేదీ), కంభం (జూన్ 4వ తేదీ).

మౌలాలీ రైల్వే ఉద్యోగులకు నగదు బహుమతులు

హైదరాబాద్, మే 15

మౌలాలీ ట్రాన్సిస్టమెంట్ యార్డులో ఈ నెల 12వ తేదీన మధురు 99 వ్యాగన్లు, మిలర్‌గేజ్ వ్యాగనలోకి, 13వ తేదీన 130 వ్యాగనలోకి ఇతర వ్యాగన్ల నుంచి దించిన సరుకును ఎక్కారు. ఇందుకు ఈ యార్డు సిబ్బందికి దక్షిణమధ్య రైల్వే ప్రధాన ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎన్. చార్యులు రెండు వందల రూపాయల నగదు బహుమతి ఇచ్చారు.

సనత్‌నగర్ సేవనుంచి ఈనెల 11వ తేదీన 184 వ్యాగన్లు, 13వ తేదీన 126 వ్యాగను విరుదల అయ్యాయి. ఇంట నగరాలలో ఇంతపెద్ద సంఖ్యలో వ్యాగన్లు విరుదలకావడం ఇంతకు మునుపు ఎన్నడూ జరగలేదు. ఇందుకు ఈ సేవను సిబ్బందికి వందరూపాయలు బహుమానంగా ఇచ్చారు.

పోలియో వ్యాధితో బాధపడుతూ కూడా సమ్మెకాలంలో రోజు తప్పకుండా పనులకు హాజరైన దక్షిణమధ్య రైల్వే ప్రధాన మెకానికల్ ఇంజనీరు కార్యాలయం గుమాస్తా శ్రీ కె. ఎన్. ఆనందకు ప్రధాన మెకానికల్ ఇంజనీరు శ్రీ ఎన్. ఏకాంబరంకు వందరూపాయలు బహుమతిగా ఇచ్చారు.

టెండరు ప్రకటన

1. 1974–75 సంవత్సరానికి హైదరాబాదులోగల 10 కేంద్రాలకు ఆహార పదార్థములను సరఫరా చేయుటకు సీలు చేయబడిన టెండరు కోరబడుచున్నవి.

2. టెండరును సీలు కవరులో అందజేయాలి టెండరును లెటర్ హెడ్ లేదా కాగితాలపై పడకలో అవసరమయినంగా పేర్కొన్న పతి కనుగు రేట్లను పేర్కొనాలి ఈ పద్దతిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, బ్యూరో ఆఫ్ మెటర్నిటీ అండ్ చైల్డ్ హెల్త్, సుల్తాన్‌బజార్, హైదరాబాదు నుండి పొందవచ్చును.

3. టెండరువెంట ఇన్‌కమ్ టాక్స్ మరియు సేల్స్‌టాక్స్ క్లియరెన్స్ మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్లను టెండరువెంట జతపర్చాలి.

4. ధరావతు పెకం రు 50/– లను టెండరును అందజేసేటప్పుడు ఈ కార్యాలయంలో చెల్లించాలి

5. టెండరు డైరక్టరేట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, సుల్తాన్‌బజార్, హైదరాబాదుకు చెందిన అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, మెటర్నిటీ అండ్ చైల్డ్ హెల్త్, హైదరాబాదు కార్యాలయమునకు 27.6.1974వ తేదీలోగా అందవలయాలి మరియు అవి ఈ కార్యాలయంలో అదేరోజున సాయంత్రం 4.30 గంటలకు హాజరయ్యే కంట్రాక్టర్ సమక్షంలో తెరువబడును.

6. టెండరును అంగీకరించిన పిదప ఎగ్రిమెంట్ బాండ్ అమలు మరియు నిబంధనల ప్రకారము సెక్యూరిటీ పెకమును డిపాజిట్ చేయాల్సి వుంటుంది

7. 27–6–74వ తేదీ సాయంత్రము 4.30 గంటల తరువాత ఈకార్యాలయంచే స్వీకరింపబడిన టెండరు అంగీకరింపబడదు మరియు అవి నిరాకరింపబడును

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ తరపున

(DIPR & T-154/74)

ఓరిఎంట్ తుఫాన్

సీలింగ్ ఫ్యాన్

6 సాంకేతి కాంశములు గొప్ప మన్నికనూ, ఎక్కువ గాలినీ కలుగ జేయును

1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మితవ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.

2 శాస్త్రీయంగా కోణింపబడి సరిసమాన తూకంకల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మేరవీచేలా చేసి, తాలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కలు సరియైన కోణాన్ని చాలా కాలం కలిగిఉంటాయి.

3 కండెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించబడుటవల్ల సులభ అమర్చికకు పోషణకు తేలిగును.

4 ఒక బాల్, ఒక బుష్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగ్‌ల ఎర్పాటువల్ల చాలా కాలం శబ్దం. చికాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.

5 ఆ రూపొందించబడిన రిగ్యులేటరు ఉపరితల బైరింగ్‌కు, కనపడ కుండా ఉండెడి బైరింగ్‌కు తగినది–అదనంగా పరిమైన తాకిడి మరియు పరిసమమైన వేగగతమును

6 ఆ ప్రఖ్యాతియైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయములు అలంకారములకు ఆదర్శవంతమైనది.

ఈరోజే వేయించండి–జీవిత పర్యంతం హాయిగాసుఖించండి!

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు–ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

GEC.1178

పేరేయించు వార్త

అన్నిరకముల నాణ్యమైన వస్త్రములపై

25% తగ్గింపు

త్రివేణి ఫ్యాషన్ మార్ట్

బాంబు యిటి సి ప్రధాన [illegible]

		మిల్లు ధర		అగ్రిషు ధర	
క్యాష్ మిలన్ పర్టింగ్స్	మీటర్‌కు	19	50	11	90
మోడిస్ 80X20 బెరిన్ పర్టింగ్స్	..	25	50	14	80
అజ్‌యా 80X20 బెరిన్ పర్టింగ్స్	..	30	–	21	–
బెరికాట్ ప్యాంట్ పీసెస్	ఒక్కొక్కటి	55	–	40	–
మోడిస్‌హాట్‌లైన్ బెరిన్ ప్యాంట్ పీసెస్	..	74	–	47	–
రబన్ నిట్ ప్యాంట్ పీసెస్	..	110	–	88	–
ఊలి ఊలి 644 నైలెక్స్ సారీస్	..	75	–	62	–
ప్రింటెడ్ బెరి వాయిల్ సారీస్	..	50	–	29	75
బీకే మట్కా సారీస్	..	65	–	50	–
ప్రింటెడ్ బెంబర్గ్ జార్జెట్ సారీస్	..	65	–	51	–
ప్రింటెడ్ నిటెడ్ చిఫన్‌సారీస్	ఒక్కొక్కటి	95	–	65	–
2X2 బ్లౌజ్ పీసెస్	..	12	25	8	95
రుబియా బ్లౌజ్ పీసెస్	..	6	50	4	25
జియాజీ ప్రింటెడ్ కాటన్	మీటర్‌కు	5	90	4	90

మోడి, బీకే, గార్డన్, లజ్‌యా, టి.ఐ.టి, కమల, భివాని, జియాజీ, ఒ.సి.యమ్. వారి వస్త్రములను అందించు పేరుగాంచిన మిల్లుల తరుపున ఏర్పాటు చేయబడినది.

స్థలము Fashions షోరూమ్ లేడి హైదరి క్లబ్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్ ఫోన్ నెం 38184

ad-ventures

జూన్ రెండవ వారంలో పాకిస్తాన్‌తో చర్చలకు ఇండియా ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

భారత పాకిస్తాన్ దేశాలమధ్య కమ్యూనికేషన్ సంబంధాలను, ప్రయాణ సౌకర్యాలను పునరుద్ధరించే విషయమై ఉభయ దేశాలమధ్య చర్చలు జూన్ రెండవ వారంలో జరగాలని ఇండియా సూచించింది.

తమవైపుగా, ఇస్లామాబాద్‌లో ఇటీవల సంబంధించిన చర్చలు జరగాలని పాకిస్తాన్ ఇటీవల చేసిన సూచనకు సమాధానంగా ఇండియా పై ప్రతిపాదన చేసింది.

ఇండియాకు నెదర్లాండ్ ఆర్థిక సహాయం

న్యూఢిల్లి, మే 15

1974.75వ సంవత్సరానికినెదర్లాండ్స్ భారతదేశానికి సుమారు 26 కోట్ల రూపాయల మేరకు ఋణ సహాయంచేస్తుంది. ఈ విషయమై రెండు దేశాల ప్రభుత్వాల ప్రతినిధివర్గాలమధ్య ఈనెల 9,10 తేదీలలో హేగ్‌లో చర్చలు జరిగాయి.

ఈ ఋణాన్ని 80సంవత్సరాకాలంలో తిరిగి చెల్లించాలి. సంవత్సరానికి 2 శాతం వడ్డీతో పాటు వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.

గుడివాడలో ఎరువులను అధికధరకు అమ్ముతున్న వ్యాపారస్థుడికి జుర్మానా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

కృష్ణా జిల్లాలోని గుడివాడలో అమ్మోనియం ఫాస్ఫేట్‌ను అధిక ధరకు అమ్మినందానికి గాను ఒక వ్యాపారస్థుడికి గుడివాడ మేజిస్ట్రేట్ శ్రీ గంగరాజు వెయ్యి రూపాయల జుర్మానా విధించారు.

గుడివాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. అన్నన్న పోలీసుల సహాయంతో ఎరువుల డీలర్‌గోదాములపై దాడిచేసి అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న వారిని పట్టుకున్నారు.

ఫిలిమ్ ఎగుమతి కార్పొరేషన్ డైరెక్టర్‌గా తారిఖ్

న్యూఢిల్లి మే 15 (పి టి ఐ)

ఈ నెల 20 వ తేదీన కలస తి తారా ఎగుమతి కార్పొరేషన్ చైర్మన్ పదవి నుండి విరమించుకుంటున్న శ్రీ ఏ. ఎం. తారిఖ్ ఆ తరువాత ఈ కార్పొరేషన్ బోర్డులో ప్రభుత్వ ప్రతినిధిగా కొనసాగుతారని సమాచార శాఖా మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ అంతకుముందు లేసిన ఆరోపణలను శ్రీ గుజ్రాల్ ప్రస్తావించి కార్పొరేషన్ పట్టి పదేళ్ళయిందనీ శ్రీ తారిఖ్ అధ్యక్షులుగా ఉన్న గత ఐదేళ్ళ కాలంలో మనదేశం నుండి ఎగుమతి అయిన తలవ చిత్రాలలో పది శాతం తలవ చిత్రాలను ఈ కార్పొరేషన్ ఎగుమతి చేసిందని తలవచిత్రాలను దొంగతనంగా ఎగుమతిచేయడం నిరోధించడానికి, అమెరికన్ చిత్రాల పోటీని తట్టుకోవడానికి శ్రీ తారిఖ్ ఉంపెటిన కర్చులు అమలుజరుగుండా సమాచారశాఖ అడ్డు కన్నిస్తదని శ్రీ నిరేన్ ఘోష్ అన్నారు.

కొత్త దేశాలకు చిత్రములను ఎగుమతి చేసే వ్యాపారాన్ని విస్తరించినప్పటికీ ఈ కార్పొరేషన్ ఎన్నో ఎగుడు దిగుళ్ళను ఎదుర్కొంటుందని వచ్చిందని ఇటు శ్రీలిప్ పరిశ్రమలోని వారు అటు పార్లమెంటు సభ్యులు ప్రజా సంస్థలు కూడా ఈ కార్పొరేషన్‌ను విమర్శించారని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

బాటాకంపెనీ షేర్ హోల్డర్లకు 22 శాతం డివిడెండ్లు

కలకత్తా, మే 15

కలకత్తాలోని బాటాకంపెనీ డైరెక్టరు బోర్డు సమావేశమయి తమకంపెనీ షేర్ హోల్డర్లకు 1973వ సంవత్సరానికి 22 శాతం డివిడెండు ఇవ్వాలని నిశ్చయించారు. 1973 ఆగస్టులో షేర్లు తీసుకున్నవారికికూడా పూర్తి సంవత్సరం లాభాలకు డివిడెండు ఇచ్చారు.

బాటా కంపెనీ 1973లో విక్రయించిన సామాన్యం మొత్తం 57కోట్ల 20 లక్షలు. ఎగుమతులు 3 కోట్ల 25 లక్షల మేరకు ఉన్నాయి టాక్సులు చెల్లించిన తరువాత మిగులు లాభాలు 84లక్షల 44 వేలు.

రాష్ట్రపతి ఉత్తర్వులు

(DIPR & T-154/74)